1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
శనివారం | మార్చి 08, 2025 | www.navatelangana.com

ఇంటర్ పరీక్షా కేంద్రాలను తనిఖీ

నవతెలంగాణ- జడ్చర్ల



ఇంటర్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ జడ్చర్ల పట్టణం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల,ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, ఉదయ మెమోరియల్ హై స్కూల్ లలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను కలెక్టర్ విజయేందిర బోయి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు.

మహిళ సాధికారతతోనే సమాజ అభివృద్ధి : కలెక్టర్

నవతెలంగాణ -మహబూబ్ నగర్



మహిళలకు హక్కులు,సమాన అవకాశాలు కల్పనతోనే మహిళా సాధికారత, సమాజ అభివృద్ధి జరుగు తుందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల హక్కులు,, సాధికారత సాధించేందుకు వేగంగా చర్యలు తీసుకోవాలి అనే అంశంతో అంత ర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో పని చేస్తూ మందుకు వెళుతున్నారు. ఇంకా ఇంటి లో,పని చేసే స్థలం లో వివక్షత తొలగి పోవాలన్నారు. ఆడ పిల్లలకు చదువుతో పాటు పనులు చెప్పిన విధంగానే మగ పిల్లలకు కూడా పనులు చెప్పాలని అన్నారు. ఇంట్లో పెంపకంతోనే వివక్ష లేకుండా పెరిగితే వారు మహిళలు జీవితం లో సాధికారత,నిర్ణయాధికారం వస్తుందన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మాట్లాడుతూ మహిళల హక్కులు భారత రాజ్యాంగంలో పొందుపరిచాయని తెలిపారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు మాట్లాడుతూ అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే దేశం లో మహిళల పట్ల వివక్ష,గృహ హింస,వారి పట్ల చిన్న చూపు కొనసాగు తుందన్నారు.మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన వారికి కలెక్టర్ మెమోంటోలు అందచేశారు. సమావేశం లో తొలుత జడ్చర్ల మెడికల్ ఆఫీసర్ డా మనుప్రియ, మిడ్జిల్ మెడికల్ ఆఫీసర్ డా శివకాంత్, సీపీఆర్ ద్వారా కార్డియాక్ అరెస్టు నుండి ప్రాణాలు ఎలా కాపాడాలి డెమో ద్వారాఅవగాహన కల్పించారు. సమావేశంలో జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారిని జరీనా బేగం,భూగర్భ జల వనరుల శాఖ డీడీ.రమాదేవి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిని ఇందిరా,వైద్య ఆరోగ్య శాఖ మాస్ మీడియా అధికారిని మంజుల ,అంగన్వాడీ టీచర్స్ ,మహిళా సంఘాల సభ్యులు ,మెప్మా నుండి ఆర్పిస్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ- నవాబ్ పేట

మండల పరిధిలోని చౌడూర్ గ్రామానికి చెందిన శంకరయ్య అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందడంతో వారికి వారి కుటుంబానికి పరామర్శించి సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా వారు పేద కుటుంబం అని తెలిసి ఆర్థిక పరమైన ఇబ్బందులు పడుతున్నారు.శంకరయ్య వారి కుటుంబానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉవ్వ గుంట శ్రీనివాస్ యాదవ్ రూ.5100అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎండి ఆసిఫ్, కాలనీ వాసులు నర్సింలు, సుదర్శన్ ,మొక్కని చెన్నయ్య, యాదయ్య, శీను, నిర్మల్, నరేందర్ యాదవ్ తదితరులు ఉన్నారు.

స్త్రీ లేనిది సృష్టి లేదు

- మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జ్యోతి అల్వాల్ రెడ్డి

నవతెలంగాణ- మిడ్జిల్



మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని పురుషులకు సమానంగా మహిళలు ఉద్యోగ రాజ కీయ రంగాలలో ఉన్నారని స్త్రీ లేనిది దేశంలో సృష్టి లేదని జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జ్యోతి అల్వాల్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటిన మహిళలపై ఏదో ఒక చోట అత్య అత్యాచారాలకు గురి కావడం చాలా బాధాకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొ స్తున్నారని తెలిపారు.కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర నాయ కులు నరసింహులు,అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు బాలయ్య, మండల అధ్యక్షులు వెంకటయ్య, ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు బాల్ రెడ్డి, మిడ్జిల్ మాజీ ఎంపీటీసీ సభ్యులు మహమ్మద్ గౌస్, వస్పుల ప్రధాన ఉపాధ్యాయులు వెంకటయ్య, బీజేపీ జిల్లా నాయకులు రాజేశ్వర్, పల్లె తిరుపతి బిజెపి మండల అధ్యక్షులు నరేష్ నాయక్, కస్తూర్బా హత్యకు అధికారి కవిత, గిరిజన ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షుల కృష్ణ నాయక్, జానకమ్మ ,ప్రియాంక, వెంకటేశ్వర్ రెడ్డి, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, నాయకులు శంకర్, నరేందర్ రెడ్డి, జహీర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ- మహబూబ్ నగర్



మూసాపేట్ మండలంలోని పోల్కంపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులే ఉపాధ్యాయులై స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులు ఉదయం ప్రార్థన సమయం నుండి తరగతుల వారిగా పాఠ్యాంశాలు బోధించి విద్యార్థులను ఆనంది ంపజేశారు. కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులుగా వెంకటేష్ ఆంగ్ల ఉపాధ్యాయులుగా అమూల్య గణిత ఉపాధ్యాయులుగా శిరీష వీటిగా కార్తికేయ ఈవీఎస్ ఉపాధ్యాయురాలుగా కీర్తన బెస్ట్ టీచర్స్ అవార్డులు అందుకున్నారు. ఈ కార్యక్ర మానికి ఎంఈఓ రాజేశ్వర్ రెడ్డి, కాంప్లెక్స్ హెచ్ఎం గోపాల్ రాజ్ , వేముల కాంప్లెక్స్ హెచ్ఎం ,. ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు పుష్ప , సీనియర్ ఉపాధ్యా యులు అరుణ్ కుమార్ రెడ్డి ,రాఘవేంద్ర భాస్కర్, అరుణ, గ్రామ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ కన్వీనర్ రాజేశ్వరి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు,అవంతి పోల్కాంపల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు నాగయ్య పాల్గొని విద్యార్థులను అభినందించారు.

హన్వాడ : మండల పరిధిలోని కొత్తపేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడిగా ఎంఈఓగా లావణ్య డీఈవోగా శ్రీధర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్‌గా శ్రీరామ్ బాధ్యత నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి గోపాల్ నాయక్ కొత్తపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సాయినాథ్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రాజమ్మ ,మండల విద్యాధికారి గోపాల్ నాయక్ హజరై మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఒక రోజు వారి యొక్క బాధ్యతలను నిర్వహించడం సంతోషమన్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిష్టా నాయక్ ,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలకు ర.20వేలు విరాళం

నవతెలంగాణ-నవాబుపేట

మండల పరిధిలోని యన్మంగండ్ల గ్రామంలో తన పుట్టిన ఊరు అయిన యన్మం గండ్ల ప్రాథమిక పాఠశాలలో తాను చదువుకొని విద్యాబుద్ధులు నేర్చు కొని ఉన్నత చదువులు చదివి ఉపా ధ్యాయ వృత్తిలో ఉన్న ప్రస్తుతం ఫత్తే పూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న వెంకటమ్మ. రూ.20వేల రూపాయలు పాఠశాల అభివృద్ధికి సహాయం చేశారు.పాఠశాల అభివృద్ధికి చాలా మంది పూర్వ విద్యార్థులు చేయూత నిచ్చి ముందుకు రావడం అభినందనీయం అన్నారు .

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది: హెచ్ఎం

మిడ్జిల్ :ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది ఎంతోమంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చిన ఘనత ఉపాధ్యాయులకే దక్కుతుందని ప్రధాన ఉపాధ్యా యులు తారా సింగ్ అన్నారు.శుక్రవారం మండలంలోని దోనూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు తోటి విద్యార్థులకు పాఠా లను బోధించారు.కార్యక్రమంలో ఉపాధ్యా యులు లక్ష్మయ్య, కృష్టా నాయక్, ఉపాధ్యాయురాలు అంజలి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ- మిడ్జిల్



మండలంలో చేసిన ప్రతి పనిని రికార్డులలో తప్పులు లేకుండా నమోదు చేయాలని జెడ్పి సీఈవో వెంక రెడ్డి చెప్పారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన 2022, నుండి 23, 2023 నుంచి 24 సంవత్సరం వరకు రికార్డులను పరిశీలించారు.అధికారులు అందరూ ప్రజలకు అందు బాటులోఉండాలని అన్ని శాఖల అధికారులు సమయ పాలన పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో గీతాంజలి, సూపర్‌డెంట్ ఆనంద్, సీనియర్ అసిస్టెంట్ శ్రావణ్, జెడ్పి సీఈవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళా బిల్లుకు మోక్షమెప్పుడో ?

- అంతర్జాతీయ మహిళా దినోత్సవం
- స్ఫూర్తితో ఆందోళనలకు సిద్ధం కావాలి
- దాడుల నుండి కాపాడటం బద్రత కోసం ఉద్యమించాలి
- మహిళల కోసం ప్రత్యేక జాబ్‌మేళాలు నిర్వహించడం సంతోషం



ఎక్కడమ్మా నీవ్వు లేనిదీ ఏమిటీ నివు చేయలేనిది పాట మహిళలను ఉన్నత శిఖరాలకు నడిపించాలని కోరుకునేది ఆదిశకు నడిపించాలని మనం అంతర్జాతీయ మహిళాదినోత్సవం జరుపుకుంటారు. మహిళలు సమాజంలో సగభాగం అవకాశాలోనూ సగం ఆస్తుల్లోనూ సగం అంతస్తుల్లోనూ సగం ఉండాలని మనం కోరుకుంటాం. పురుష సమాజంతో పాటుగా విధులు నిర్వహిస్తూ... అమ్మ పాత్ర పోషిస్తుంది. అందుకే ప్రతి ఏటా అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటాము. పురుషులతో సమానంగా హక్కులు ఉండాలని ఉద్యమాలు చేస్తుంటే మహిళా బిల్లు అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం నాన్చుడు దోరణి ప్రదర్శిస్తుందని మహిళా సంఘం నాయకులు మేధావులు కోరుతున్నారు. నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నవతెలంగాణ ప్రత్యేక కథనం.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

చట్టాలు అమలు కావడం లేదు.



రాజ్యాంగంలో ఎన్ని చట్టాలు చేసినా...మహిళలకు న్యాయం జరగడం లేదు. మహిళ సాదికారిత అనేది ఎండమావిగా మారింది. కేంద్రం లో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై దాడులు చేసిన వారిని కాపాడుతున్నారు. హత్యలు అత్యాచారాలు అమానవీయ ఘటనలు ప్రతి రోజు ఎన్నో జరుగుతున్నాయి. యాంత్రికంగా అంత ర్జాతీయ మహిళా దినోత్సవాలు జరిపి ఆతర్వాత స్త్రీలను అవమాన పరిచే విదంగా ప్రవర్తిస్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలను కాపాడటానికి నడుం బిగించాలి. లేకుంటే మహిళల ఆగ్రహానికి గురికాక తప్పదు.

లక్ష్మి , ఐద్వా జిల్లా కార్యదర్శి, వనపర్తి

ముందుతరం నాయకుల పోరాటాలే శరణ్యం



ప్రపంచ వ్యాప్తంగా మహిళలు మన ముందుతరం నాయకులు పోరాటాలే శరణ్యం అనుకున్నారు. హక్కుల కోసం సమానత్వం కోసం కనీస వేతనాల కోసం బద్రత కోసం పోరాడారు. అడిగితే ఇచ్చేది బిక్ష పోరాడితే వచ్చేది హక్కు మహిళలు సమానత్వం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సూర్ఫితో పోరాటాలకు సిద్ధం కావాలని కోరుతున్నాం.

నర్మద, ఐద్వా జిల్లా కార్యదర్శి, గద్వాల జిల్లా

సమాజంలో మహిళలు ఎదుగుతున్నారు



సమాజంలో సగ బాగమైన మహిళలు పురుషులతో సమానంగా ఎదుగుతున్నారు. ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా పురుషులతో పోటీ పడు తున్నారు. గతంలో వంటింటి కుం దేలుగా ఉన్న స్త్రీలు నేడు అన్ని రంగాలలో ముం దుకు వస్తున్నారు. వైమానిక, సౌరంగం వంటి భయానక పరిస్థితుల్లో విధులు నిర్వహిస్తున్నారు.

స్వర్ణసుధాకర్‌రెడ్డి
మాజీ జడ్పీచైర్‌ఫర్సన్ , మహబూబ్‌నగర్

రైతుల సమస్యలు పరిష్కరించడమే లక్ష్యం



రైతుల సమస్యలు పరిష్కరి ంచడమే తమ లక్ష్యం. బాలానగర్ మండలంలో ఉన్న రెవెన్యూ గ్రామ పంచాయతీలలో ఉన్న రైతుల సమస్యలు ఎప్పటికప్పుడు ఏఈఓలతో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పరిష్కరిస్తున్నాం.

సుజాత,
బాలానగర్ వ్యవసాయశాఖ అధికారి

మార్పు మన ఇంటి నుండే మొదలవ్వాలి



ప్రతి ఏటా అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నాం.అయితే మహిళలపై వివక్ష, దాడులు ఆగడం లేదు.ఆమెకు పుట్టుక నుండే కష్టాలు మొదలవుతాయి.మహిళలు విద్యావంతులు అయితే ఆకుటుంభం ఉన్నతంగా ఎదుగుతోంది. విద్య, వైద్యం ఉద్యోగం వంటి వాటిలో ఆమె ముందు వరసలో మహిళలు ఉంటే అంతర్జాతీయ మహిళాదినోత్సవం వాదన నెరవేరినట్లే.

డాక్టర్. ప్రతిభ, సుశ్రుత ఆసుపత్రి ,మహబూబ్‌నగర్

గ్రామ సమస్యలు పరిష్కరిస్తున్నాం



సర్పంచులు ఎంపీటీసీలు లేకపోయినప్పటికీ మండలానికి వచ్చే ప్రజలకు ఎప్పటికప్పుడు కార్యదర్శిలచే సమస్యలు పరిష్కరిస్తున్నామని మండల విస్తీర్ణ అధికారి పదవి ఎంతో గర్వకారణమని మండల విస్తీర్ణ అధికారి విజయకుమారి అన్నారు.

విజయ కుమారి,
బాలానగర్ పంచాయతీ విస్తీర్ణ అధికారి

మహిళా సాధికారత కోసం పనిచేయాలి



నవమాజంలో సగ బాగం ఉన్న మహిళలో అవకాశాల్లో ఉండటం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాదికారిత కోసం పనిచేస్తు న్నామని మాటల్లో చెబుతన్నారు. కాని చేతల్లో కానరాదు. . మహిళలపై దాడులు చేసిన వారినే బీజేపీ ప్రభుత్వాలు కాపాడుతున్నాయి. వీరికి ఆహార భద్రత లేదు. 56 శాతం రక్తహీనతతో జీవిస్తున్నారు. అందుకే మహిళలు ఉద్యమాలకు సిద్ధం కావాలి.

పద్మ, ఐద్వా జిల్లా కార్యదర్శి, మహబూబ్‌నగర్

ప్రజల సమస్యలు తీర్చడమే తమ లక్ష్యం



ఉప తహసీల్దారుగా పనిచేయటం తమకెంతో గర్వకారణంగా ఉందని ప్రజలతో మమేకంగా ఉంటూ ప్రజల సమస్యలు తీర్చడమే తమ లక్ష్యమని డిప్యూటీ తహసీల్దార్ లిఖితారెడ్డి. అన్నారు భూ సమస్యలు పరిష్కరించడమే తమ లక్ష్యమని ఆమె కొనియాడారు.

- లిఖితారెడ్డి ,డిప్యూటీ తహసీల్దార్ ,బాలానగర్

మహిళా బిల్లు ఎందుకు అమలు చేయడం లేదు



కేంద్రంలో ఇప్పటి వరకు అనేక రాజకీయ పార్టీలు అధికారంలో వచ్చాయి. ఎన్నికలకు ముందు మహిళా బిల్లు ప్రస్తావన తెచ్చి ఆతర్వాత గాలికి వదలుతున్నారు. సమాజంలో సగ బాగం ఉన్న మహిళలకు కేంద్ర రాష్ట్ర మంత్రి వర్గంలో ఎందుకు ప్రాధాన్యత ఇవ్వడం లేదు. మహిళలపై దాడులు చేయకుండా నిర్భయ వంటి చట్టాలు తెచ్చినా అవి అమలుకు నోచుకోవడం లేదు. పొలిటకల్ నాయకుల పిల్లలు ఈ కేసుల్లో ఇరుక్కుంటే వారిని సునాయసంగా బయటకు తెస్తున్నారు. మహిళలను ఎన్నికలకు ముందు ఓటుయ బ్యాంకుగా ఉపయోగించు కుంటున్నారు. తల్లిగా కూతురుగా బిడ్డగా అత్తగా అమ్మగా వివిధ రకాల పాత్రలు పోషిస్తూ... ఉన్న అమ్మకే దిక్కులేకుండా పోతుంది. ప్రతి ఏటా అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు జరుపుకోవడం కాదు వారిని గౌరవించి సమాజంలో సమానంగా బతికేలా చూడాలని కోరుతున్నాం.

మణెమ్మ, మాజీ జడ్పీటీసీ , నాగర్‌కర్నూల్

మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలి : సీఐటీయూ

నవ తెలంగాణ మహబూబ్ నగర్



మహిళలపై ప్రతిరోజు జరుగుతున్న హింసను అరికట్టాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ,జిల్లా నాయకులు కిల్లె గోపాల్ డిమాండ్ చేశారు.శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోసీఐటీయూ ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం సందర్భంగా మున్సిపల్ టౌన్ హాల్ నుంచి క్లాక్ టవర్ వరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, జిల్లా నాయకుడు కిల్లె గోపాల్ మాట్లాడుతూ మహిళలు బాలికలపై జరుగుతున్న హింసను అరికట్టాలన్నారు.సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు.జర్మనీ విప్లవకారుడిని సోషలిస్టు నాయకురాలు కార్ల బెట్టిని ప్రతిపాదన ప్రకారం ఆగస్టు 1910లో డెన్మార్క్ లోని కూపన్ హాల్లో జరిగిన అంతర్జాతీయ సోషలిస్టు ఉమెన్స్ కాన్ఫరెన్సో మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరపాలని నిర్ణయం నిర్ణయమైందన్నారు. ప్రతి ఒక్కరికి ఏదో ఒక రోజు ప్రత్యేకమైనది ఉంటుందన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి8న జరపాలని ఆ సదస్సులో ప్రకటించారన్నారు. మహిళలకు చట్టసభలలో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.కానీ గత సంవత్సరం కేంద్ర ప్రభుత్వం ముసల్లు కన్నీళ్ల కారుస్తూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని ప్రగల్బాలు పలికి గత పార్లమెంటు ఎన్నికలలో ఆ యొక్క మాటను నిలదీసుకోలేకపోయిందన్నారు. బీజేపీ ప్రభుత్వం మహిళల పట్ల గౌరవం లేదన్నారు. భారత దేశంలో మహిళలు, బాలికల పైన సగటు ప్రతి 15 నిమిషాలకు ఒక అత్యాచారం నమోదు అవుతుందన్నారు.కానీ వాటికి రక్షణ కల్పించడంలో బీజేపీ ప్రభుత్వం విఫలమైందన్నారు. మహిళా కార్మికుల అందరికీ ప్రకృతి సెలవులు సౌకర్యాలు ,నర్సింగ్ విరామాలను కల్పించాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి బి చంద్రకాంత్, టౌన్ కన్వీనర్ జి రాజ్ కుమార్ ,ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు యాదమ్మ, పద్మ , భాగ్య, రాజేశ్వరి,మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎర్ర నర్సింలు, శేఖరు, విశ్వనాథం పాల్గొన్నారు.

రోడ్డు పనులు వేగవంతం చేయాలి: ప్రజా సంఘాల ఐక్యవేదిక

నవతెలంగాణ- జడ్చర్ల

167 జాతీయ రహదారి సింగల్ గడ్డ ప్రాంతంలో రోడ్డు పనులు వేగవంతం చేయాలని ఐక్యవేదిక ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు అన్నారు. శుక్రవారం తహసీల్దార్ నరసింగ్ రావుకి 167 జాతీయ రహదారిపై వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 167 జాతీయ రహదారి సింగల్ గడ్డ ప్రాంతంలో రోడ్డు పనులు వేగవంతం చేయాలనీ కోరారు. జడ్చర్ల నుంచి అంతర్రాష్ట్ర ప్రధాన రహదారి వెల్కమ్ బోర్డు నుంచి సాయినగర్ కాలనీ వరకు రోడ్డు నిర్మాణ పనులు దాదాపు రెండు సంవత్సరాలుగా నత్త నడకన కొనసాగిస్తున్నారని తెలిపారు.దీంతో సిగ్నల్ గడ్డ ప్రాంతమంతా నిత్యం రాత్రింబవలు భారీ వాహనాల రాకపోకలతో దుమ్ముతో స్థానికప్రజలు ,ఇతర ప్రాంతాలనుండి ఈ రహదారి గుండా వెళ్లే ప్రయాణీకులు కూడా అనారోగ్యానికి గురౌతున్నట్టు తెలిపారు.నాసిరకం, మట్టి కంకర వాడుతున్నారు, రోజుకు 4 సార్లు క్యూరింగ్ వాటర్ చెయాలి కానీ చేయడంలేదు. గతంలో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకోల్లాడం జరిగిందన్నారు. సంబంధిత కాంట్రాక్టర్ వారం పది రోజుల్లో రోడ్డు నిర్మాణం పూర్తి చేసి ప్రయాణికుల ఇక్కట్లను తొలగించాలని ప్రభుత్వాన్ని కోరారు.లేనియెడల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ప్రజా సంఘాల నాయకులు తెలుగు సత్తయ్య బీసీ జాగృత సేన రాష్ట్ర అధ్యక్షులు కృష్ణయాదవ్, రజక సంఘం జాతీయ కన్వీనర్ నడిమింటి శ్రీనివాసులు , జహంగీర్ పాష ,బొల్లెమోని నిరంజన్, గొడుగు నర్సిములు, గోపాల్, సురబీ విజయ్ కుమార్, బీమ్ రాజ్ , కట్ట మురళి మహేష్ , తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

నవ తెలంగాణ -మిడ్జిల్

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పైన ఉందని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గోదా కృష్ణ యాదవ్ పిలుపునిచ్చారు.జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని మల్లాపూర్ గ్రామంలో కాంగ్రెస్ యువజన కార్యకర్త సమావేశానికి ఆయన పాల్గొని మాట్లాడారు గత పది సంవత్సరాల నుంచి గత ప్రభుత్వంపై కొట్లాడి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చామన్నారు.అనంతరం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మహేష్ ఇతర కమిటీ సభ్యులను ఎన్నుకున్నట్లు అని చెప్పారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అయ్యన గౌడ్,సుకుమార్ రెడ్డి,శ్రీకాంత్, సైదులు, గోపాల్,నాగశేసు, నగేష్,శివ,తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి : సీఐటీయూ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కార్మికులకు కనీస వేతనం 26000 నిర్ణయించి,73 షెడ్యూల్ ఎంప్లాయ్మెంట్ డ్రాఫ్ట్ కనీస వేతనాల జీవో తక్షణమే సవరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు.శుక్రవారం సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా లేబర్ కమిషనర్ సూపర్‌డెంట్ రఘువీర్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ లలో కనీస వేతన డ్రాఫ్ట్ జీవోలను విడుదల చేసిందన్నారు.. వేతనాల నిర్ణయం అశాస్త్రీయంగా చేశారు.పాత వీడిఏ ను ప్రస్తుతం పొందుతున్న వేతనంలో కలిపారే తప్ప కొత్త డ్రాఫ్ట్ జీవోలలో నయా పైసా పెంచలేదన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన డ్రాఫ్ట్ జీవోలను సవరించి, కనీస వేతనం రూ. 26వేలు నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం మినిమం ఫోర్ లెవెల్ వేజ్ రోజుకు 178 రూపాయలుగా నిర్ణయించిందన్నారు. నెలకు 4,628 రూపాయలతో బ్రతకాలని బీజేపీ ప్రభుత్వం చెప్తుందన్నారు. బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల వేతనాలు సంక్షేమం కార్మిక చట్టాలపై తీవ్రమైన దాడి చేస్తున్నదన్నారు.కార్మికులు కనీస వేతనాలు కోసం పోరాడి సాధించుకోవాలన్నారు.73 షెడ్యూల్ ఎంప్లాయ్మెంట్ లో పనిచేస్తున్న కార్మికులు కనీస వేతనాలు సవరించాలని డిమాండ్ చేశారు. దీనికోసం కార్మికులు తిరగబడి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.ఇందులో వెంకటయ్య, కేశవులు, హనుమంతు, వెంకట్ రాములు, నాగేష్, కనకయ్య, రామచంద్రయ్య తదితరులు వినతి పత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు

ముమ్మరంగా సాగుతున్న సీసీరోడ్డు పనులు

నవతెలంగాణ -బాలానగర్



గ్రామాలలో సర్పంచులు ఎంపీటీసీలు లేకపోయినప్పటికీ గ్రామాలల్లో సీసీ రోడ్డు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి సహ కారంతో హరిజనవాడలో సీసీ రోడ్డు పనులు జరుగుతున్నాయని మాజీ సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు హరి సింగ్ నాయక్ తెలిపారు.బాలానగర్ మండల పరిధిలోని నందారం గ్రామంలో శుక్రవారం హరిజనవాడలో సీసీ రోడ్డు పనులు 20 లక్షల రూపాయల వ్యయంతో పనులు ముమ్మరంలో జరుగుతున్నట్లు గ్రామ మాజీ సర్పంచ్ హరి సింగ్ నాయక్ తెలిపారు. ఎక్కడ ఎవరికి ఎలాంటి సమస్య ఉండకుండా ఉండేందుకు ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి సహకారంతో పనులు జరుగుతున్నట్లు తెలిపారు. జగత్ రెడ్డి పలువురు ఉన్నారు.

అనారోగ్యంతో మాజీ సర్పంచ్ మృతి

బాలానగర్ : బాలానగర్ మండల పరిధిలోని గౌతాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మల్లి కేడి యాదగిరి (50) గత వారం రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్నారు. గురువారం రాత్రి ఉస్మానియా ఆస్పత్రిలో మృతి చెంది నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఇతను మండల తహసీల్దార్ కార్యాలయం ముందు చిన్న డబ్బాలోప్రజలకు అవసరమైన పత్రాలను అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారని స్థానికులు తెలిపారు.

అందరికీ ఆదర్శం మహిళా మూర్తి

- గెజిటెడ్ అధికారిగా కొల్లూరి వెంకటమ్మ
- సేవ కార్యక్రమాలతో జాతీయ మహిళా రత్న అవార్డు

నవతెలంగాణ- నవాబ్ పేట



మండల పరిధిలోని యన్మంగండ్ల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబంలో జన్మించి ఎన్నో కష్టాలు ఎదుర్కొని ఉన్నత చదువులు చదివి ఉపాధ్యాయురాయలుగా బాధ్యతలు నిర్వహిస్తూనే మరోవైపు నిరుపేదలు ఎవరికి ఆపద వచ్చినా వారికి ఆర్థికంగా సామాజికంగా అండగా ఉంటూ తనకు తోచిన సహాయం కొల్లూరి వెంకటమ్మ చేస్తున్నారు. అలా ముందుకు సాగుతున్న కొల్లూరి వెంకటమ్మ గెజిటెడ్ ప్రధానోపా ధ్యాయురాలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫతేపూర్ గ్రామంలో పని చేస్తుంది. తాను చేసే సేవా కార్యక్రమాలు మహిళా మూర్తులకే ఆదర్శంగా నిలుస్తూ,తాను చేసిన సామాజిక సేవలు గుర్తించి ప్రభుత్వం జాతీయ మహిళా సేవారత్న అవార్డు ను 2021 సంవత్సరంలో అందజేశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుర్చీలు, రాక్స్ సామాగ్రి సంబంధించిన వస్తువులు హాస్పిటల్ కి సంబంధించిన అవసరాల నిమిత్తం డొనేట్ చేసి తన ఉదాహరణ చాటు కున్నారు. తాను చేసిన సేవా కార్యక్రమాలను మదర్ చారిటబుల్ ట్రస్ట్ అనంతపురం జిల్లా వాసి. 2021 వ సంవత్సరంలో జాతీయ మహిళా రత్న అవార్డును అందుకున్నారు.

తండాల అభివృద్ధే బీజేపీ లక్ష్యం

నవ తెలంగాణ- మిడ్జిల్

మారుమూల గ్రామాలలో ఉన్న తాండాలు అభివృద్ధి చెందితనే దేశం మరింత అభివృద్ధి చెందుతుందని కేంద్ర ప్రభుత్వం తండాలకు గ్రామీణ ప్రాంతాలకు ఎన్నో నిధులు కేటాయిస్తుందని బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పాలమూరు ఎంపీ డీకే అరుణ సహకారంతో మండలంలోని లింబ్యా తండ గ్రామ పంచాయతీలో మండల అధ్యక్షులు నరేష్ నాయక్ తో కలిసి సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి.బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ రాజేశ్వర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పల్లె తిరుపతి ,జిల్లా కౌన్సిల్ మెంబర్ వెంకటేశ్వర రెడ్డి, విష్ణు, జడ్చర్ల మండల అధ్యక్షులు అమర్నాథ్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు నరేందర్, గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం నాయకుల ఇంటింటి సర్వే



నవతెలంగాణ-వీపనగండ్ల

మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో శుక్రవారం సీపీఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం గ్రామ కన్వీనర్ బాలగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలైన ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, అర్హులైన వారికి పెన్షన్లు, రేషన్ కార్డులు మంజూరు చేయకపోవడం తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపరిష్కారం కోసం పోరాటాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు నాగరాజు, గ్రామ నాయకులు వెంకటస్వామి, కమిటీ సభ్యులు తిరుపతయ్య, రామకృష్ణ, రంగస్వామి, మేస్త్రి కృష్ణయ్య, పరమేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు వనపర్తికి సీపీఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాక

- సీపీఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు

నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి పట్టణ స్థానిక సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో అధ్యయనం చేసేందుకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ వనపర్తి జిల్లా కేంద్రానికి రానున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిశీలన చేసి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 1 నుండి మార్చి చివరి దాకా స్థానిక సమస్యలపై సర్వేలు చేశాక, దశల వారీగా ఆందోళనలు చేపట్టబోతున్నట్లు తెలిపారు. వనపర్తి జిల్లాలో వివిధ గ్రామాల్లో, మండలాల్లో మార్చి 1 నుండి సర్వేలు చేపట్టి ఆందోళనలకు సిద్ధమవుతున్నామని పేర్కొన్నారు. వనపర్తి పట్టణ ప్రజలు ప్రజా సమస్యలపై సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీకి, సీపీఎం జిల్లా నాయకత్వానికి తెలియజేయాలని ప్రజలను కోరారు.

యాసంగి పంటలకు సాగు నీరందిస్తాం

- ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి



నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

యాసంగి పంటలకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం కల్వకుర్తి ఎత్తిపోతల పరిధిలో సాగు చేసిన యాసంగి పంటలకు పస్పుల బ్రాంచ్ కెనాల్ నుంచి రైతులతో కలిసి మంత్రి నీటిని విడుదల చేశారు. అనంతరం ఆయన బైక్‌పై తిరుగుతూ కాలువలను పరిశీలించి మాట్లాడుతూ ప్రాజెక్టుల్లో ఉన్న నీటి నిల్వల ఆధారంగా సాగు నీరు పొదుపుగా వాడుకునేందుకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, పంటలు కోతకు వచ్చే వరకు అప్రమత్తంగా ఉండాలని నీటి పారుదల శాఖ అధికారులకు సూచించారు. తెలంగాణ రైతులు దేశానికే ఆదర్శంగా నిలిచేలా వారి సంక్షేమం, అభ్యున్నతికి సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోత పథకం ప్యాకేజీ కింద నార్లపూర్ , ఏదుల రిజర్వాయర్ మధ్య ఓపెన్ కాల్వ నిర్మాణం పనుల అంచనాల పెంపు ప్రతిపాదనలకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని దీంతో పనులు వేగవంతం కానున్నాయని వివరించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్ట్ లను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అడిగిన వెంటనే నీటిని విడుదల చేయడంతో కోడేరు, పాన్‌గల్, వీపనగండ్ల, చిన్నంబావి మండల రైతుల హర్షం వ్యక్తం చేస్తూ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్

నవతెలంగాణ-మదనాపురం

కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలందరికి అండగా నిలుస్తుందని దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామానికి చెందిన సుతారి కృష్ణ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ స్థానిక నాయకుల అధ్వర్యంలో ఎమ్మెల్యేను సహాయం కోరగా స్పందించిన ఆయన సీఎం సహాయనిధి నుంచి రూ. 2 లక్షలు మంజూరుచేయించారు. శుక్రవారం ఆయన బాధిం కుటుబానికి ఎల్ఓసి అందజేశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆల కూతురి వివాహానికి హాజరైన సీఎం



నవతెలంగాణ - మదనాపురం

హైదరాబాద్‌లోని శంషాబాద్ జీఎంఆర్ కన్వెన్షన్‌లో గురువారం దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కూతురు ప్రీతిరెడ్డి రెడ్డి వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పలువురు మంత్రులు, మాజీ మంత్రులు, ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గంలోని మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు తదితరులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

తాసీల్దార్ కార్యాలయ భవనానికి నిధులు మంజూరు

నవతెలంగాణ -వనపర్తి రూరల్

రేవల్లి మండల తాసిల్దార్ కార్యాలయం నూతన భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ.32 లక్షలు మంజూరు చేసిందని ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందుకు సంబంధించిన ప్రొసీడింగ్ కలెక్టర్ ఆదర్శ్ సురభి జారీ చేశారన్నారు. అడిగిన వెంటనే భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రికి ఎమ్మెల్యే మేఘారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మండలం దేవరపల్లి గ్రామాన్ని మోడల్ గ్రామంగా ఎంపిక చేసి శుక్రవారం ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడు మండ్ల హనుమంతు ఇంటి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీపాద్, పంచాయతీ సెక్రెటరీ నరేష్, నాయకులు పరమేష్, రమతుల్లా, తుల సిరాజ్ యాదవ్, నల్గొండ శ్రీనివాసులు, గ్రామ అధ్యక్షుడు గోవర్ధన్, నాయ కులు సత్యం, మన్నయ్య, సోమంజి, వెంకటేష్, పరమేష్ , అంజనేయులు స్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ఇందిరమ్మ రాజ్యమని, ఇల్లు లేని నిరుపేద అందరికీ ఇల్లు కల్పించడమే లక్ష్యమన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-మదనాపురం

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం వాహనాన్ని పట్టుకున్నట్లు ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు. ఎస్సై వివరాల మేరకు అమరచింత మండలానికి చెందిన వెంకటేష్ పందుల మేత కోసం చుట్టుపక్కల గ్రామాల నుండి రేషన్ బియ్యాన్ని సేకరించి అక్రమంగా ఆటోలో అత్మకూరు మండలం నుంచి మదనాపురం తరలిస్తుండగా శుక్రవారం ఉదయంరైల్వే గేట్ వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. ఆటోను పోలీస్ స్టేషన్‌కి తరలించి సివిల్ సప్లై అధికా రులకు సమాచారం ఇచ్చామన్నారు. సివిల్ సప్లై డీటీ దుబ్బాక పరమేష్ పంచనామ నిర్వహించి ఆటోలో ఉన్న 9 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని కొత్తకోట స్టాక్ పాయింట్‌కి అప్పగించారన్నారు. డీటీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్

నవతెలంగాణ- వీపనగండ్ల

విద్యార్థులు కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎస్సై రాణి అన్నారు. మండల కేంద్రంలోని ఎంఆర్‌సి ప్రాథమిక పాఠశాలలో, విద్యార్థులు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం నిర్వహించిన సమావేశానికి ఎస్సై ముఖ్య అతిథిగా హాజరై హెచ్‌ఎం శైలజతో కలిసి విద్యార్థులకు బహు మతులు అందజే శారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రంజిత్ గౌడ్, భారతి, రవికు మార్, రాజ స్వప్న, క్రాంతికుమార్, మురళీధర్, అరుణ, చైర్మన్ బక్కమ్మ పాల్గొన్నారు.

అలరించిన ఫుడ్ ఫెస్టివల్

నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు పట్టణంలోని కృష్ణవేణి హై స్కూల్‌లో శుక్రవారం నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ అలరించింది. కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు రాఘవేందర్ గౌడ్ ప్రారంభించగా విద్యార్థులు తయారు చేసి వంటకాలతో 40 స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాశీ విశ్వనాథ్, హరీష్, అనిల్, రవికుమార్ , ఫరూక్, రామకృష్ణ పద్మ, మానస, శశికళ, తేజ, ప్రవళిక, సల్మా తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జబ్బార్
- సమస్యల పరిష్కారం కోసం రిలే దీక్షలు ప్రారంభం



గోపాల్‌దిన్నె గ్రామంలో దీక్ష శిబిరంలో మాట్లాడుతున్న జబ్బార్

నవతెలంగాణ- వీపనగండ్ల

ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ.జబ్బర్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని గోపాల్‌దిన్నే గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సీపీఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను చేపట్టారు. దీక్షలను జబ్బార్ ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సన్నవడ్లకు బోనస్ ఇస్తామని 20 శాతం మంది రైతులకు మాత్రమే బోనస్ డబ్బులు వేసి మిగతా 80 శాతం మంది రైతులకు ఇవ్వకపోవడం తో వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే బోనస్ డబ్బులు వేయాలని డిమాండ్ చేశారు. 40 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదని, రైతు భరోసా మూడు ఎకరాల ఉన్న రైతు లకు వేశామని చెప్తున్నా ఇంకా 20 శాతం పైగా రైతులకు రాలేదన్నారు. ప్రతి రైతుకు రైతు భరోసా డబ్బులు వేయాలని డిమాండ్ చేశారు. గోపాల్ దిన్నె లింకు గ్రామాలకు బీటీ రోడ్లు వేయాలన్నారు. గ్రామానికి అదనంగా రెండు బస్సులు వేసి రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. 357 సర్వే నెంబర్లలో గ్రామానికి చెందిన దళిత, బీసీలకు భూమి చూపించి పట్టాలి ఇవ్వాలన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు పెన్షన్లు ఆత్మీయ భరోసా పథకాలు అమలు చేయాలన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించకుంటే ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని ఈ పోరాటంలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జూరాల సాగునీరు చివరి ఆయకట్టు గ్రామాలకు అందడం లేదని దీంతో పంటలు వేసిన రైతులు అప్పుల పాలయ్యే పరిస్థితి నెలకొందన్నారు. జూరాల అధికారులు వారాబంది పద్ధతిలో నీరు వదిలినా పెబ్బేరు వరకే వస్తున్నాయన్నారు. జూరాల ప్రాజెక్టు 17 టీఎంసీలకు ఎస్టిమేషన్ చేసి 11 టీఎంసీలకు మాత్రమే నిర్మాణం చేపట్టారని, ప్రాజెక్టు చేపట్టి 40 సంవత్సరాల అయిందని ప్రాజెక్టు లో వండుమట్టి పేరుకు పోయి 7 టీఎంసీల నీరు మాత్రం నిల్వ ఉంటుందన్నారు. అధికారులు పాలకులు స్పందించి ప్రాజెక్టులో పేరకు పోయిన వండు మట్టిని తొలగించి నీటి నిలువ సామర్థ్యం పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు పెద్ద ఖాజా, మండల కార్యదర్శి డి.బాల్ రెడ్డి, గ్రామ నాయకులు శేఖర్ రెడ్డి, వెంకటయ్య, నిరంజన్, భాస్కర్ , రాముడు ,కుర్మయ్య, చంద్రయ్య కృష్ణయ్య శ్రీనివాసులు, మౌలాలి, వెంకటేష్, నాగన్న, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

వంతెన నిర్మాణాల్లో జాప్యం తగదు



నవతెలంగాణ- పెబ్బేరు

ఉమ్మడి పెబ్బేరు మండలంలోని వంతెన నిర్మాణం పనుల్లో జాప్యం తగదని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ.జబ్బార్ అన్నారు. పెబ్బేరు, శ్రీరంగాపూర్ మండలాల్లోని కొల్లాపూర్ రహదారిలో నిర్మాణంలో ఉన్న వంతెనలను శుక్రవారం ఆయన సీపీఎం బృందంతో కలిసి పరిశీలించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ కొల్లాపూర్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై ప్రజలు. వాహనదారులు ఇబ్బందులు పడుతునా ప్రభుత్వానికి పట్టడం లేదని విమర్శిం చారు. షేర్‌పల్లి, వెంకటాపూర్ దగ్గర వంతెన పనులు ప్రారంభించి దాదాపు మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ పూర్తి కాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి కారణమన్నారు. వర్షాకాలం వచ్చిందంటే ఎగువన ఉన్న రంగసముద్రం రిజర్వాయర్ నీరు భారీగా పారడం వల్ల దారి మళ్లించడంతో అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. భారీ వర్షాలకు అసంపూర్తిగా ఉన్న వంతెనలు కూడా తెగిపోయే ఆస్కారం ఉందన్నారు. పనులు నాణ్యతపై, ఆర్అండ్‌బి అధికారుల పర్య వేక్షణ సక్రమంగా లేక పోవడంతో పాటు ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం దారు ణమన్నారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించి తక్షణమే వంతెన నిర్మాణాలను వర్షాకాలంలోపు పూర్తి చేయాల ని లేకుంటే సీపీఎం ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళన చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వీటితో పాటు జానంపేట, బున్యాధిపూర్ గ్రామాల మధ్యలో ఉన్న వంతెనను కూడా పూర్తి చేయాలన్నారు. కార్య క్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఎండీ.పెద్ద ఖాజా, నాయకులు ఆర్.భాస్కర్, ఉషేన్, మన్యం, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

- సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు రమేష్

నవతెలంగాణ-ఆత్మకూరు



చంద్రప్ప తండాలో సర్వే నిర్వహిస్తున్న నాయకులు

గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఆర్.ఎస్ రమేష్ డిమామాండ్ చేశారు. అమరచింత మండల చంద్రప్ప తండా గ్రామపంచాయతీ పరిధిలో నెలకొన్న ప్రజా సమ స్యలపై శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ చంద్రప్ప తండా గ్రామపంచాయతీలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. డ్రైనేజీ సమస్య, సీసీ రోడ్ల సమస్య, ఉపాధి హామీ పథకం కింద నక్షబాట రోడ్లన్నీ ఇప్పటివరకు వేయలేదన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులను విస్మరించారన్నారు. గిరిజన గ్రామపంచాయతీ ఏర్పాటు చేసి ఐదు సంవత్సరాలు పూర్తయిన నేటికీ అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్లు పనులను వెంటనే చేపట్టాలని, ఉపాధి హామీ పథకం కింద చిన్నచింతకుంట వెళ్లే రోడ్డుని నక్ష బాట రోడ్డు పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. తండాలో లోవోల్టేజ్ సమస్య ఉన్నా విద్యుత్ శాఖాధి. కారులు స్పందించలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, జిల్లా కలెక్టర్ స్పందించి గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు, అజయ్, నర్సింహా, రవి నాయక్, రాఘవ, నాయకులు వెంకటేష్ నాయక్, పుల్య నాయక్, హరియా నాయక్ర , లింగ నాయక్, రవి నాయక్, పాళ్య నాయక్, పాండు నాయక్, . తిరుపతి, రమేష్, శ్రీను నాయక్, పాల్గొన్నారు.

పామ్‌రెడ్డిపల్లిలో ధర్నా..

గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ శుక్రవారం అమరచింత మండలంలోని పామ్‌రెడ్డిపల్లి గ్రామపంచాయతీ వద్ద సీపీఎం నాయకులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బి.వెంకటేష్ మండల నాయకులు శంకర్ మాట్లాడుతూ పామ్ రెడ్డిపల్లిలో నెలకొన్న సమస్యలపై సీపీఎం ఆధ్వర్యంలో సర్వే చేపట్టామని ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పలు సమస్యలను మా దృష్టికి తెచ్చారన్నారు. గ్రామంలో వాటర్ ట్యాంక్ నిర్మించి ప్రజలకు మంచినీళ్ల అందించాలని మరియు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్లను లబ్ధిదారులకు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్దే ఇవ్వాలన్నారు. పింఛన్లు అమరచింత పోస్ట్ ఆఫీస్‌లో చెల్లిస్తుండడంతో వృద్ధులు, వికలాంగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామంలో కొన్ని ఏరియాల్లో సీసీ రోడ్లు లేక మొరుగునీరు రోడ్లపై ఆగుతున్నాయని కావున సీసీ రోడ్లు వేయాలని, గ్రామ పంచాయతీ ఆఫీస్ నుండి మరికల్ రోడ్డు వరకు డ్రైనేజీ నిర్మించాలని అదేవిధంగా గుడి నుండి నర్వ వెళ్లే దారిలో రోడ్డు కొంత కబ్జాకు గురైందని అధికారులు స్పందించి రోడ్డును కాపాడాలన్నారు. గ్రామంలో దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి శర్ఫొద్దీన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామ కార్యదర్శి మోహన్, నాయకులు రాజు, నాగరాజు, మహేష్, అశోక్, బాలకృష్ణ ,శివకాంత్, మొగిలమ్మ, అనంతమ్మ, సరితమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు సమిష్టిగా కృషి చేయాలి

- ఐద్వా జిల్లా కార్యదర్శి లక్ష్మి, అధ్యక్షురాలు సాయిలీల

నవతెలంగాణ-వనపర్తి

మహిళా సాధికారతకు ప్రభుత్వంతోపాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమిష్టిగా కృషి చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు, కన్వీనర్ సునీత, ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ.లక్ష్మి అధ్యక్షురాలు గద్వాల సాయిలీల, భాగ్యలక్ష్మి కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో సీఐటీయూ, ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభ నిర్వహించారు. సభకు సాయిలీల అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు, బాలికలపై జరుగుతున్న హింసను అరికట్టాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. శ్రమ దోపిడీకి హక్కుల అనచివేతకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమమే అంతర్జాతీయ మహిళా దినోత్సవం అన్నారు. మీడియా, సాహిత్యం, సాంస్కృతిక రంగాలలో వస్తున్న పెను మార్పులు విష సంస్కృతిని పెంచుతున్నారు. మనువాదం ముసుగులో మహిళలపై కొనసాగుతున్న వల్ల 78 ఏళ్ల స్వాతంత్ర రాజ్యాంగ ఫలాలు ఇంకా ఆస్వాదించలేక పోతున్నారు. కులం, మతం గృహ హింస, హత్యలు పెరుగుతున్నాయి. వీటిని అరికట్టడంలో పాలకులు విఫలం చెందారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేటు, మతోన్మాద అనుకూల విధానాలు మహిళలను సమస్యల సుడిగుండంలో కి నెటాయన్నారు. ఈ సభలో శ్రామిక మహిళలు ఐద్వా మహిళలు ఎన్‌పీఆర్డీ నాయకులు ఉమా ,రేణుక, సుగుణమ్మ శ్యామల ,చిట్టెమ్మ, భాగ్య ,పార్వతి ,నారమ్మ, మంగమ్మ నాగమ్మ పార్వతి కాలనీ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ఉన్నత స్థానంలో ఉండాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత

నవతెలంగాణ- వనపర్తి

మహిళలు అన్ని రంగాల్లో అత్యున్నతమైన స్థానంలో ఉండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్. సునీత అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా ప్రధాన న్యాయస్థానంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాల్గొని ప్రసంగించారు. మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఉచిత న్యాయ సేవలు అందిస్తుందని తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వీ.రజని మహిళా హక్కులు, చట్టాల గురించి వివరించారు. అదేవిధంగా పని ప్రదేశాలలో మహిళలను లైంగికంగా వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రైవేటు ప్రభుత్వ ఇతర కార్యాలయాల్లో కచ్చితంగా నలుగురితో కూడిన ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. బాధితురాలు సమాచారాన్ని గోప్యంగా ఉంచుతారన్నారు. కావున పని ప్రదేశాలలో లైంగికంగా వేధించబడిన మహిళలు ధైర్యంగా కార్యాలయంలో ఉన్న ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీలలో ఫిర్యాదులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు కే కవిత, బి రవికుమార్,వై జానకి బి శ్రీలత పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం



నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలో శుక్రవారం సిల్వర్ జూబ్లీ క్లబ్ ప్రెసిడెంట్ ఎం.సత్యశీల రెడ్డి ఆధ్వర్యంలో కీర్తిశేషులు నారమ్మ నరసింహారెడ్డి, బాదం పాండురంగయ్య స్మారక పురుషుల ఉమ్మడి మహబూబ్ నగర్ జిలా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ఈ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్పీ రావుల గిరిధర్ హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. క్రీడలలో పాల్గొనడం ఎంతో స్ఫూర్తిదాయకమని ప్రతి ఒక్కరు క్రీడలు ఆడుతూ మానసిక, శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవాలని అన్నారు, క్రీడలలో గెలుపు ఓటములు సహజమని క్రీడల ద్వారా శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ఏర్పాటుచేసిన సిల్వర్ జూబ్లీ క్లబ్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సీఐ కృష్ణ, సిల్వర్ జూబ్లీ క్లబ్ జనరల్ సెక్రెటరీ ఎస్ కృష్ణారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఏ దామోదర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ ఏ రమేష్, గేమ్స్ సెక్రటరీ ఎస్ మోహన్ రెడ్డి, కోశాధికారి బి నరసింహ, ఎంసీ మెంబర్ తిమ్మారెడ్డి, కే లక్ష్మి, కాంత్ రెడ్డి, జి జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



సమావేశంలో మాట్లాడుతన్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

జిల్లాలో ఈ నెల 21వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులకు ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులకు పదో తరగతి పరీక్షల నిర్వహణపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ గని తో కలిసి అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 21 నుంచి ఏప్రిల్ 2 వరకు జరగనున్న పదో తరగతి పరీక్షలలో మాల్ ప్రాక్టీస్ కు తావివ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 36 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారని మొత్తం 683 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు ఆయన తెలిపారు. పరీక్ష ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12 గంటలకు ఉంటుందని పరీక్ష హాలులోకి సెల్ ఫోన్ లను, ఎలక్ట్రానిక్ వస్తువులు, గడియారాలు అనుమతించొద్దని సూచించారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడంలో చీఫ్ సూపరింటెండెంట్లదే ప్రధాన బాధ్యతన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఏసీజీ గణేష్, చీఫ్ సూపర్డెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఇతర విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అత్యాచార నిందితుడిపై కేసు నమోదు చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు



ధర్నాలో మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ- వనపర్తి

జగిత్యాల జిల్లా రాయికల్‌లో ఆశా వర్కర్‌పై అత్యాచారం చేసిన నిందితుడిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు, ఆశవర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సునీత డిమాండ్ చేశారు. అత్యాచార ఘటనను నిరసిస్తూ శుక్రవారం ఆశ వర్కర్స్ యూనియన్, సీటీయూ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌక్‌లోనిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యాచారానికి గురైన ఆశా వర్కర్ కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నింధితుడిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి బాధితురాలికి రూ.5 లక్షలు ఇవ్వాలని, కలెక్టర్ నిధుల నుండి తక్షణ సహాయం కింద రూ.50 వేలు ఇవ్వాలన్నారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఇల్లు కట్టించి ఇవ్వాలన్నారు. ఆశా వర్కర్లకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ,లక్ష్మి, జిల్లా అధ్యక్షురాలు సాయిలీల, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మహిళా కన్వీనర్ విజయలక్ష్మి, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు భాగ్య, సునీత, రమాదేవి, లక్ష్మీ సంతోష, రేణుక, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ- వనపర్తి

ఆశా వర్కర్ పై అత్యాచారం చేసి బెదిరింపులకు పాల్పడిన నిందితుడి నిందితుడిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పోలీసుల నిర్లక్ష్యం, ప్రభుత్వం కఠినంగా వ్యవహరించకపోవడంతో ఇలాంటి ఘటనలు చోట చేసుకుంటున్నాయని విమర్శించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించి, చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని, మహిళల రక్షణ కోసం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

చివరి ఆయకట్టు రైతులకు తప్పని కష్టాలు

- సీపీఎం మండల కార్యదర్శి వెంకట్‌రాములు

నవతెలంగాణ-మదనాపురం

ఏనుకుంట రిజర్వాయర్ చివరి ఆయకటు రైతులకు కష్టాలు తప్పడం లేదని సీపీఎం మండల కార్యదర్శి వెంకట్ రాములు అన్నారు. చివరి ఆయకట్టు వరకు సాగునీరందించాలంటూ శుక్రవారం మదనాపురం మండలం తిర్మలాయపల్లె గ్రామానికి చెందిన రైతులతో కలిసి సీపీఎం నాయకులు అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భగా వెంకట్ రాములు మాట్లాడుతూ ఏనుకుంట రిజర్వాయర్ ఆయకట్టు కింద సాగుచేసిన పంటలు చేతికొచ్చే సమయానికి ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రిజర్వాయర్ ఆయకట్టు కాలువలు జమ్ము, పిచ్చి మొక్కలు, షిల్ట్, చెత్తాచెదారం పేరుకపోయి పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. దీంతో చివరి ఆయకట్టుకు సాగు నీరు అందడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నిధులు విడుదల చేసి కాలువకు లైనింగ్ చేపట్టాలని డిమాండ్ చేశారు. జిల్లా ఇరిగేషన్ ఉన్నత అధికారులు కాలువలను పరిశీలించి వెంటనే మరమ్మతులు చేసి రైతులకు సాగునీరు అందించాలని కోరారు. లేనియెడల ప్రతి గ్రామం నుంచి రైతులను సమీకరించి మండల వ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శనివారం | మార్చి 08, 2025 | www.navatelangana.com

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి.రాజేష్ బాబు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ సమాజంలో మహిళలు, పురుషులకు సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. ప్రతి పురుషుడి విజయం వెనక స్త్రీ కృషి ఉంటుందన్నారు. పూర్వపు రోజుల్లో స్త్రీలు ఇంటికే పరిమితం అయ్యే వారు కానీ ఈ రోజుల్లో స్త్రీలు ఇంటి నుంచి ధైర్యంగా బయటకు వచ్చి అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. అనంతరం న్యాయ శాఖ మహిళా ఉద్యోగులను శాలు వాలు, మెమొంటోలతో సత్కరించారు. కార్యక్రమంలో సెక్రెటరీ డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సబితా, కుమారి ఎన్ శ్రీనిధి సెకండ్ అడిషనల్ జూనియర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాధాకృష్ణ, బార్ సెక్రెటరీ పర్వత్ రెడ్డి, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం.మధుసూదన్ రావు, న్యాయవాదులు న్యాయశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు కోరుతూ సీపీఐ(ఎం) రాస్తారోకో



నవతెలంగాణ - బల్మూరు

మండల పరిధిలోని నర్సాయిపల్లి స్టేజి నుంచి గ్రామంలోకి బీటీ రోడ్డు వేయాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శంకర్ నాయక్ మాట్లాడుతూ 20ఏళ్ల క్రితం వేసిన బీటి రోడ్డు పూర్తిగా ధనసమై రాళ్లు తేలుతుండటంతో రహదారి పైన వచ్చే వాహనాలు అదుపుతప్పి కింద పడి గాయాల పాలవుతున్నారని, బీటీ రోడ్డు పూర్తిగా ధ్వంసమై కంకర రాళ్లు తేలడంతో వచ్చిపోయే వాహనాదారులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నర్సాయిపల్లి గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు చేసి వెంటనే వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే రోడ్డు మంజూరు చేసి టెండర్ వేసి బీటి రోడ్డు వెంటనే వేయాలని డిమాండ్ చేశారు. రోడ్డు మొత్తం పూర్తిగా ధ్వంసం కావడంతోనే ఆర్టీసీ బస్సు కూడా గ్రామానికి రావడం లేదని గ్రామం నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లడం కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని వెంటనే బస్సు గ్రామానికి వచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాల ని వారు కోరారు. గ్రామంలో తీవ్రమైన వాటర్ సమస్య గిరిజనుల ఎదుర్కొంటున్నారని భగీరథ నీళ్లు రెగ్యులర్గా గ్రామానికి వచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకొని ప్రతి ఇంటికి మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. లేనిచో గ్రామ ప్రజల చే రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని అధికారులను హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బాలు, నాయకులు సరిగా హథిరామ్, లక్ష్మణ్, సోమల, సిమ్లా, బాలు, హుని, లక్ష్మి, గ్రామ ప్రజలున్నారు.

నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యం.తారా సింగ్



నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారా సింగ్ డిమాండ్ చేశారు. పట్టణంలో శుక్రవారం ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానాన్ని తీసుకొచ్చి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. విద్యార్థుల మీద బలవంతంగా కాషాయకరణ రుద్దుతుందని వారు కేంద్ర ప్రభుత్వం మీద మండిపడ్డారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించకుండా మత మతపరమైన విద్యను పాఠ్యాంశాల్లో చేర్చి విద్యార్థుల మెదలలో కాషాయకన్నా చేర్చే ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో విద్యరంగానికి 30శాతం నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజురియంబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్కాలర్షిప్, ఫీజురియంబర్స్‌మెంట్ విడుదల చేయకపోతే ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గవర్నమెంట్‌లో కనీస విద్యాశాఖ మంత్రిని కేటాయించలేని పరిస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందని విమర్శించారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ బస్టు పట్టి పోతున్న ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి పట్టించుకోవడంలో నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని ప్రభుత్వంపై మండిపడ్డాడు. రాష్ట్రంలో సంక్షేమ హాస్టల్స్ మెచ్చార్జీలు నేటికీ విడుదల చేయగా అనేక ఇబ్బందులు పడతావున్న పట్టించుకున్న పరిస్థితి లేదు. గురుకులాలు వందల సంఖ్యలో ఏర్పాటుచేసిన ఆ వసతి గృహాలలో వస్తువులు కరువయ్యాయి. సొంత భవనాలు లేక ఇరుకు గదులలో విద్యార్థులు కాలం వెళ్లదీస్తున్నారు. పురుగుల అన్నం, నీళ్ల సాంబార్‌తో విద్యార్థులు సతమతమవుతున్నారని, నాణ్యమైన ఆహారం అందక స్థానిక ఉపాధ్యాయుల వేధింపులు భరించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగానికి తగిన బడ్జెట్ కేటాయించకపోవడం వలన నేడు విద్యార్థులకు ఉన్నత విద్య అందని ద్రాక్షల తయారైందన్నారు. విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ మైనార్టీ విద్యార్థులు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ లేక చదువులను మధ్యలోనే ఆపేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రవేట్ విద్యాసంస్థల అధిక ఫీజుల యొక్క దోపిడీ నిత్య కృతమవుతున్న పాలక ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యా వ్యవస్థపైన సరైన ప్రణాళిక తయారు చేసి విద్యారంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు. అనంతరం నూతన డివిజన్ కమిటీని ఎన్నుకున్నారు. నూతన డివిజన్ అధ్యక్షుడిగా రామ అర్జున్, ఉపాధ్యక్షుడిగా రెహమాన్, నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా జమాలుద్దీన్, సహాయ కార్యదర్శిగా అనూష, ఖాజా, భాను, 16 మందితో నూతన డివిజన్ కమిటీ ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో వంశీ, శ్రీనాథ్, గౌతం, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించండి

- సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి ఎస్.అశోక్



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

తాగునీటి సమస్య పరిష్కరించాలని సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి ఎస్.అశోక్ డిమాండ్ చేశారు. కొల్లాపూర్ మండలం ముక్కిడి గుండం గ్రామంలో పెద్దవాగుపై వంతెన నిర్మాణ పనులలో భాగంగా మిషన్ భగీరథ పైప్ లైన్‌లకు అంతరాయం కలగడం ద్వారా గత వారం రోజులుగా ప్రజలు తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్యతో పాటు ఇతర సమస్యలు కూడా చాలానే ఉన్నాయన్నారు. ప్రత్యామ్నాయంగా మిషన్ భగీరథ పైప్ లైన్‌లను ఏర్పాటు చేసి గ్రామ ప్రజల దాహార్తిని తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల మండలంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ప్రజలను సమీకరించి ఖాళీ బిందెలతో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు ఎస్.సేవ్యానాయక్, శ్రీశైలం, రాజు, రాముడు, ఇందిరమ్మ, శేషమ్మ తదితరులు పాల్గొన్నారు.

పస్పుల బ్రాంచ్ కెనాల్ నుంచి సాగునీరు విడుదల చేసిన మంత్రి



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

కేఎల్ఐ ఆయకట్టు పరిధిలోని రైతులకు పంట సాగు కోసం సాగునీటి ఇబ్బందులు ఏర్పడడంతో శుక్రవారం ఎక్సైజ్ అండ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సంబధిత అధికారులతో కలిసి కాలువల వెంట బైక్ పై ప్రయాణం చేస్తూ కేఎల్ఐ కాలువను పరిశీలించారు. అధికారులు, రైతులతో కలిసి శుక్రవారం పస్పుల బ్రాంచ్ కెనాల్ నుంచి సాగునీరు విడుదల చేశారు. దీంతో కోడేరు, పాన్‌గల్, వీపనగండ్ల, చిన్నంబావి మండలాల రైతుల పంట సాగుకు సాగునీరు అందుతుందని తెలిపారు. అడిగిన వెంటనే స్పందించి పస్పుల బ్రాంచ్ కెనాల్ నుంచి సాగునీరు విడుదల చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఆయా మండలాల రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

ఆగిన బాలికల రుతస్రావం ప్యాడ్స్ సరఫరా

- పిరియడ్స్ వస్తే తలదించుకునే పరిస్థితి
- 2016 నుంచి సరఫరా నిలిపేసిన ప్రభుత్వం
- నాణ్యమైన ప్యాడ్స్‌ను ప్రభుత్వం సరఫరా చేయాలి
- ప్యాడ్స్‌ను సరఫరా చేసి విద్యార్థినీల ఆత్మగౌరవాన్ని కాపాడాలి
- డాక్టర్ రమ్య సౌజన్య కల్వకుర్తి



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

మనం ఆధునిక సమాజంలో జీవిస్తున్నాం. వంటిపై బట్ట రక్షణ కోసం ఆత్మగౌరవం కోసం ధరిస్తున్నాం. ముఖ్యంగా మహిళలకు అయితే దినచర్య ప్రత్యేకంగా ఉంటుంది. ఇక రుతుస్రావం సమయంలో ఒకోసారి మహిళలు పడే బాధలు వర్ణనాతీతం. ముఖ్యంగా పాఠశాలలకు కళాశాలలకు వెళ్లే బాలికలు నానా అవస్థలు పడతారు. వారు ప్రతి నెల రుతుస్రావం జరిగినప్పుడు విద్యార్థినులు పడే ప్యాడ్స్‌లేక అనేక ఇబ్బందులు పడుతుతుంటారు. రాష్ట్ర ప్రభుత్వం 10ఏళ్ల క్రితం 2016-17లో మాత్రమే కళాశాలలు, గురుకాలలలో ఉండే వారి కోసం ప్యాడ్స్ సరఫరా చేసి ఆతర్వాత నిలిపేశారు. ముఖ్యంగా ప్రభుత్వ గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో చదివే వారు పిరియాడ్స్ వచ్చినప్పుడు అశాస్త్రీయ పద్ధతుల వల్ల ఇతర రుగ్మతలు వచ్చి గర్భసంచి వ్యాధులతో పాటు ఇతర రోగాల బారిన పడే అవకాశాలున్నాయి. అందుకే నాణ్యమైన ఆరోగ్యకరమైన ప్యాడ్స్ సరఫరా చేసి బాలికల ఆరోగ్యాలను కాపాడాలని పలు స్వచ్ఛంద సంస్థలు, వైద్యులు కోరుతున్నారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి బాలికలకు అందించే ప్యాడ్స్ భారమౌతుంది. ఆధునిక సమాజంలో బాలికలు ప్యాడ్స్ వాడకపోతే భవిష్యత్తులో అనేక ఇబ్బందులొస్తాయి. పాత బట్టలు, నాణ్యమైనవి వాడకపోవడం వల్ల వారు అనారోగ్యాల బారిన పడే అవకాశాలున్నాయి. మార్కెట్‌లో వాషబుల్ ప్యాడ్స్ సైతం అందుబాటులోకి వచ్చాయి. వనపర్తిలో 12 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. నారయణపేటలో 8, గద్వాలలో 7, నాగర్‌కర్నూల్‌లో 16 మహబూబ్‌నగర్ జిల్లాలో 15 జూనియర్ కళాశాలలు ఉన్నాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో ఎన్‌టీఆర్, ఎంవీఎస్, బూర్గుల రామకృష్ణారావు డిగ్రీ కళాశాలున్నాయి. మొదటి సంవత్సరం చదివేవారు 2680 మంది బాలికలు, రెండో ఏడాది చదివేవారు 4210 మంది బాలికలున్నారు. డిగ్రీ కళాశాలలో 1500 మంది విద్యార్థులలో 800 మంది బాలికలు విద్యను అభ్యసిస్తున్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో16 డిగ్రీ కళాశాలలు, 16 జూనియర్ కళాశాలలు, 40 కళాశాలాలు గవర్నమెంటు సెక్టారులో నడుస్తున్నాయి. వీటి పరిధిలో 10 వేల మంది బాలికలు చదువుతున్నారు. గద్వాల జిల్లాలో 8 జూనియర్ కళాశాలలు, 3 డిగ్రీ కళాశాలలు, 20 గురుకులాలు నడుస్తున్నాయి. వీటి పరిధిలో 2వేల మంది బాలికలు చదువుతున్నారు. వనపర్తి జిల్లాలో 12 జూనియర్ కళాశాలలు, గవర్నమెంటు సెక్టారు పరిధిలో 20 కళాశాలలు ఉన్నాయి. నాలుగు డిగ్రీ కళాశాలలున్నాయి. జూనియర్ కళాశాలలోనే 2100 మంది విద్యార్థులు చదువుతున్నారు. నారాయణపేట జిల్లాలో 8 జూనియర్ కళాశాలలు మాడల్ పాఠశాలలు 2, ట్రైబల్ 1, ఎస్సీ 6, బీసీ 3, కేజీబీవీ 9, జూనియర్ కళాశాలలు 6, ఒకేషనల్ 2 ఉన్నాయి. వీటి పరిధిలో 4156 మంది విద్యార్థులున్నారు. ఇందులో 3 వేలకు పైగానే బాలికలున్నారు. రెండో ఏడాది చదివే జనరల్‌కు చెందిన వారు 4049 మంది ఒకేషనల్ 586 మంది, మొత్తం 4635 మంది ఉన్నారు. మొత్తం 8791 మంది విద్యార్థులో 5274 మంది బాలికలు ఉంటారు. వీరందరికి నాణ్యమైన ప్యాడ్స్‌ను వాడేవిదంగా చర్యలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

ఆరోగ్యంపై ప్రభావం..

విద్యార్థినీలు వాడే ప్యాడ్స్ నాణ్యమైనవిగా ఉండటం లేదు. ముఖ్యంగా హాస్టళ్లు, గురుకులాలలో ఉండే వారు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు వాడుతున్న పాడ్స్‌లో అధికంగా ప్లాస్టిక్, రేడియస్‌ను వాడుతున్నారు. కెమికల్స్ సైతం అధికంగా ఉపయోగిస్తారు. వీటివల్ల అలర్జీ, తలనొప్పి, కడుపునొప్పి తరుచుగా వస్తోంది. ముఖ్యంగా ఆర్మోన్ల సమస్య వస్తోంది. బ్లీడింగ్ అధికంగా ఉండి శరీరం అంతా నీరసంగా ఉంటుంది. ఇన్‌ఫెక్షన్ అవుతోంది. ముఖ్యంగా చిన్నతనంలో నాణ్యమైన ప్యాడ్స్ వాడకపోతే మునుముందు సంతాన సమస్య సైతం ఏర్పడుతోంది. అందుకే నాణ్యమైన కాటన్, అరటి బెరడు, పోట్టుతో తయారు చేసిన వాటిని వాడి విద్యార్థినీలు తమ ఆరోగ్యం కాపాడుకోవాలంటే ప్రభుత్వమే నాణ్యమైన ప్యాడ్స్‌ను సరఫరా చేయాలని పలువురు కోరుతున్నారు.

నాణ్యమైన ప్యాడ్స్‌ను వాడాలి..



విద్యార్థులు నాణ్యమైన ప్యాడ్స్‌నే వాడాలి. ముఖ్యంగా తక్కువ ఖర్చుతో వస్తున్నాయని డిస్పోజబుల్ వాడితే మునుముందు ప్రమాదకరంగా మారుతోంది. అరటిబెరడు, బొంగుబెరడ, చెక్క పొట్టుతో తయారు చేసిన ప్యాడ్స్ వాడితే మంచిది. వీటివల్ల పోల్యూషన్ సైతం ఉండదు.

\- డాక్టర్ రమ్య, కల్వకుర్తి.

ప్రభుత్వం సరఫరా చేస్తేనే ఆరోగ్యదాయకం..



ప్రభుత్వం విద్యార్థినిలకు నాణ్యమైన ప్యాడ్స్ సరఫరా చేసి వారి ఆరోగ్యాలను కాపాడాలి. ముఖ్యంగా బాలికలకు ప్యాడ్స్ నాణ్యంగా లేకుండా అనేక రోగాలు చుట్టుముడుతాయి. అందుకే నాణ్యమైన వాషబుల్ ప్యాడ్స్ సరఫరా ద్వారా విద్యార్థుల ఆరోగ్యం కాపాడటమేగాకు వాతావరణ పోలూష్యన్ సైతం తగ్గుతోంది. విద్యార్థులు సైత ప్యాడ్స్ విషయంలో అవగహన కల్గి ఉండాలి.

\- జహాన్, డీఐఈఓ మహబూబ్‌నగర్ జిల్లా.

200 మందికి ప్యాడ్స్ పంపిణీ చేస్తున్నాం.



బాలికలకు అసౌకర్యంగా ఉండరాదనే ఐక్యతా పౌండేషన్ ఆధ్వర్యంలో క్లాత్ పంపిణీ చేస్తున్నాం. కల్వకుర్తిలోని కేజీబీవీ పాఠశాలలో చదవే 200 మంది విద్యార్థినీలకు వీటిని అందజేస్తున్నాం. ఇకో ఫ్రెండ్లీ రీ యుసబుల్ క్లాత్ ప్యాడ్స్ వీరికి ఉపయోగకరంగా ఉంటాయని ఎంచి వీటిని అందజేస్తున్నాం. విద్యార్థులు వీటిని ఉపయోగించుకోవాలని కోరుతున్నాం.

\- సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, ఐక్యతా పౌండేషన్ చైర్మెన్, టాస్క్ సీఓఓ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు.

ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎం.శంకర్ నాయక్

నవతెలంగాణ - బల్మూరు

ఇల్లు లేని నిరుపేదలందరికీ అధికారంలోకి రాంగానే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని, ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చెయ్యాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శంకర్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొండనాగుల గ్రామంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో దళిత కాలనీలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75ఏళ్లు పూర్తి కావస్తున్న ఇప్పటివరకు తలదాచుకోవడానికి



ఇండ్లు లేకపోవడం దుర్మార్గమని, ఇట్లాంటి నిరుపేదలకు ప్రభుత్వం ఇండ్లు నిర్మాణం చేసి ఇవ్వాల్సిన బాధ్యత పాలకులదని గుర్తు చేశారు. కొండనాగుల గ్రామంలో ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలందరికీ కూడా ప్రభుత్వ స్థలం గుర్తించి స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం కోసం సహకరించాలని డిమాండ్ చేశారు. లేనిచో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో స్థలాన్ని ఆక్రమించి అందరితో గుడిసెలు వేయిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో



సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి భాస్కర్, నాయకులు మహేందర్, లక్ష్మయ్య, వెంకటయ్య ఉన్నారు.

కొల్లాపూర్ : ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సీపీఐ(ఎం) టౌన్ కార్యదర్శి ఎండి.సలీం ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం కొల్లాపూర్ పట్టణంలో 4వ వార్డుల పరిధిలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో సంజీవ్ కుమార్, సాయి గౌతమ్, చిట్టెమ్మ, సుజాత, గోవిందమ్మ పాల్గొన్నారు.

మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి.ఆంజనేయులు

నవతెలంగాణ -కల్వకుర్తి

గ్రామపంచాయతీ కార్మికులకు సంబంధించిన మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో కల్వకుర్తి ఎంపీడీవో కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా నిర్వహించి సీనియర్ అసిస్టెంట్‌కి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి శంకర్, అధ్యక్షులు మహేష్, ఉపాధ్యక్షులు అర్జున్, మైసమ్మ మంజుల, కృష్ణమ్మ, లక్ష్మమ్మ వెంకటేష్, శ్రీను పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఎంపీడీవో కోటేశ్వర్‌కి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ, రాము, కృష్ణ, వెంకట్ రెడ్డి, రాము, వెంకటయ్య, సుబ్బయ్య, భూషన్న, బాలస్వామి ఉన్నారు.

పెద్దకొత్తపల్లి : గ్రామపంచాయతీ కార్మికుల గత ఐదు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.దశరథం డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు సీఐటీయూ, గ్రామపంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో ధర్నా చేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మండల అధ్యక్షులు ఇంద్రకంటి బాలస్వామి, రాముడు, మల్లేష్, రాజేందర్, రవి, సిద్ధిరాముడు, పరశురాముడు, బిచ్చన్న, రాజు, లక్ష్మయ్య,చెన్నమ్మ, లక్ష్మి మండల వివిధ గ్రామాల గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



కల్వకుర్తి..

కొల్లాపూర్ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో కొల్లాపూర్ ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఆర్డీవో కార్యాలయంలోని ఏవో భరత్ కుమార్‌కి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర్, గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి మల్లేష్, మండల అధ్యక్షులు బాలస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు కుర్మయ్య, జిల్లా నాయకులు పరమేష్, గిరిజన సంఘం సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.అశోక్, డీవైఎఫ్ఐ నాయకులు ఎం.బాలు, సహదేవుడు, చంద్రమ్మ, సాయమ్మ, వెంకటయ్య ఉన్నారు.

బల్మూరు : గ్రామపంచాయతీ కార్మికులు గత



నాగర్‌కర్నూల్..

నాలుగు నెలల నుంచి జీతాలు రాక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కుటుంబం గడవలేని పరిస్థితిలో గ్రామపంచాయతీ కార్మికులు ఉన్నారని వెంటనే నాలుగు నెలల పెండింగ్ వేతనాలు విడుదల చేసి కార్మికులకు న్యాయం చేయాలని సీఐటీయూ మండల నాయకులు శంకర్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మనమూరు ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులచే సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మండల అధ్యక్షులు నిరంజన్, నాయకులు శంకర్, కొండయ్య, ఈశ్వరయ్య, భారీమం తదితరులున్నారు.

వంగూరు : రాష్ట్ర బడ్జెట్ సమావేశాల ప్రకారం గ్రామపంచాయతీ సిబ్బందికి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని గ్రామపంచాయతీ సిబ్బంది అధ్యక్షులు మౌలాన్ అన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిఒకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి మండపల్లి బాలస్వామి, ఉపాధ్యక్షులు రాఘవేందర్, లింగమయ్య జనార్ధన్, శ్రీను, బాలనారి, శంకరయ్య తదితరులు పాలొన్నారు.



పెద్దకొత్తపల్లి..



కొల్లాపూర్..



వంగూరు..

వంద పడకల ఆస్పత్రి ఏర్పాటుకు అనుమతులు..!

- ఎమ్మెల్యే కసిరెడ్డి కృషితో ఉత్తర్వులు జారీ..

నవతెలంగాణ-కల్వకుర్తి

ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్న వంద పడకల ఆస్పత్రి ఏర్పాటుకు ఇన్నాళ్లకు గ్రీన్ సిగ్నల్ లభించింది. స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేకంగా కృషి చేసి సీఎం రేవంత్ రెడ్డి పై ఒత్తిడి తేవడంతో కల్వకుర్తి పట్టణంలో వంద పడకల ఆస్పత్రి ఏర్పాటు చేయడానికి శుక్రవారం సంబంధిత శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఉన్న 50 పడకల ఆస్పత్రి యధావిధిగా ఉంటుంది. మరోచోట 100 పడకల ఆస్పత్రి నిర్మాణం చేపట్టి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోమన్నారు. ప్రస్తుతం ఉన్న 50 పడకల ఆస్పత్రిలో శిశువులతో పాటు గర్భిణీలకు ఇక్కడ వైద్య సేవలు అందించనున్నారు. 100 పడకల ఆస్పత్రిలో మాత్రం జర్నల్ వైద్య సేవలు అందించేందుకు ఏర్పాట్లు చేసే విధంగా ఉత్తర్వులు జారీ చేశారు.

- గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 50 పడకల ఆస్పత్రి ఏర్పాటుకు అనుమతులు..



గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రస్తుతం ఉన్న 50 పడకల ఆస్పత్రి స్థానంలోనే మరో 50 పడకలు అదనంగా ఏర్పాటు చేసి 100 పడకల ఆస్పత్రిగా మార్చడానికి హడావిడిగా ఉత్తర్వులు జారీచేసి శంకుస్థాపన సైతం చేశారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఈ విషయంపై ప్రత్యేకంగా చొరవ తీసుకోవడం వల్ల ప్రస్తుతం ఉన్న 50పడకల ఆస్పత్రి యధావిధిగా ఉంచి అదనంగా మరో వంద పడకల ఆస్పత్రి నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశారు.

- 100 పడకల ఆస్పత్రి ఏర్పాటుతో మెరుగైన వైద్య సేవలు

గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా అన్ని హంగులతో 100 పడకల ఆస్పత్రిని నిర్మించి ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం 100 పడకల ఆస్పత్రి నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ప్రస్తుతం ఉన్న 50 పడకల ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందడం లేదని విమర్శలు ఉన్నాయి. గతంలో మాదిరి కాకుండా కార్పోరేట్ స్థాయిలో పొందపడకల ఆస్పత్రి నిర్మాణం చేపట్టి పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది.

- పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకే ఈ ఆస్పత్రి : ఎమ్మెల్యే

కల్వకుర్తి నియోజకవర్గంలో పేద, మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకే వంద పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం కృషి చేసాం. అడిగిన వెంటనే కల్వకుర్తి లో 100 పడకల ఆస్పత్రి మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆస్పత్రి మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రి దామోదర్ రాజనర్సింహకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఆయన చెప్పారు.

వేరుశనగ రైతులకు మద్దతు ధర చెల్లించేందుకు చర్యలు : ఎమ్మెల్యే



నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

వేరుశనగ రైతులకు మద్దతు ధర చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేరుశనగ కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం తెలంగాణ పొల్యూషన్ బోర్డు మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. ఇప్పటికే రుణమాఫీ పేరుతో 23వేల కోట్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. వేరుశనగ కొనుగోలు సందర్భంగా తూకాలలో మోసం జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ మనీలా సంజీవ్ యాదవ్, సింగల్ విండో చైర్మన్ జనార్దన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, మార్కెటింగ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్‌పై అత్యాచారం చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు

నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

జగిత్యాల జిల్లా రాయికల్‌లో ఆశ వర్కర్‌గా పనిచేస్తున్న దళిత మహిళను విధులు ముగించుకుని ఇంటికి వెళుతున్న సందర్భంలో ఆమెను అత్యాచారనికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు డిమాండ్ చేశారు. అత్యాచారం సంఘటనను నిరసిస్తూ శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆశ వర్కర్స్‌తో కలిసి నిరసన చేశారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు రఫికసుల్తానా మాట్లాడుతూ మహిళలకు నేటి సమాజంలో ఇంత డెవలప్‌మెంట్ శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందినప్పటికీ మహిళలు ఏ రంగంలో చూసిన స్వేచ్ఛగా పనిచేసే పరిస్థితులు కరువయ్యాయని, అదేవిధంగా అత్యాచారం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి శిక్షించడానికి కూడా పోలీసులు మీన మీసాలు లెక్కపెట్టడం చూస్తే బాధేస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు సుభద్ర, భాగ్యలక్ష్మి, శైలజ, రామేశ్వరమ్మ హసీనా, స్వాతి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారాసింగ్, కల్వకుర్తి డివిజన్ కార్యదర్శి జమాలుద్దీన్, ప్రజా నాట్యమండలి జిల్లా కన్వీనర్ బొల్లె జగన్ పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

పెద్దకొకపల్లి : మండల పరిధిలోని సాతాపూర్ గ్రామంలో మామిడి తోట కౌలు దారుడు గొడుగు బాలయ్య అనే వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు స్థానిక ఎస్సై సతీష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వనపర్తి మండలం కడుగుంట్ల గ్రామానికి చెందిన గొడుగు బాలయ్య(59) సాతాపూర్ గ్రామానికి చెందిన కోళ్ల మల్లేష్ మామిడి తోటను పది నెలల క్రితం కౌలుకు తీసుకున్నాడని మామిడి తోటలో భార్య ఎల్లమ్మతో కలిసి తోటలోనే ఉండేవాడని ఆయన తెలిపారు. కాగా వారం రోజుల క్రితం భార్యతో కలసి తన స్వగ్రామమైన కడుగుంట్లకు వెళ్లి బుధవారం బాలయ్య ఒక్కడే సాతాపూర్ గ్రామానికి వచ్చి మామిడి తోటకు వెళ్లాడని శుక్రవారం మామిడి తోట సమీపంలో ఉన్న దయ్యాల కుంటలో పడి అనుమానాస్పదంగా మృతి చెందాడని మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నారని, భార్య గొడుగు ఎల్లమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు..

ఊరుకొండ : రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన ఊరుకొండ మండల కేంద్రంలోని కల్వకుర్తి జడ్చర్ల ప్రధాన రహదారిపై గల సబ్ స్టేషన్ సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. ఊరుకొండ మండలం రామ్‌రెడ్డిపల్లి గ్రామానికి చెందిన గువ్వ చిన్న వెంకటయ్య(48) అనే వ్యక్తి తమ గ్రామానికి వెళ్లే క్రమంలో ఊరుకొండ నుంచి ముచ్చర్లపల్లి వైపుకు కాలినడకన వెళ్తుండగా అదే గ్రామానికి చెందిన వడ్డే మల్లయ్య పెద్ద అల్లుడు రాజు అతని తోడల్లుడు మండల కేంద్రానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో ఊరుకొండ సబ్ స్టేషన్ వద్ద నడుచుకుంటూ వెళుతున్న చిన్న వెంకటయ్యను పల్సర్ బైక్‌తో ఢీకొట్టడంతో అక్కడి కక్కడే కిందపడి కోమాలోకి వెళ్లినట్లు సమాచారం. పల్సర్ బైక్ నడుపుతున్న రాజుకు కూడా తీవ్ర గాయాలైనట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. గాయపడ్డ వారిని 108 అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా.. చిన్న వెంకటయ్య పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించినట్లు కుటుంబీకులు తెలిపారు. ఈ మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై కృష్ణదేవ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బ్యాంక్ అధికారులు..
భద్రత ఏర్పాట్లు చేసుకోవాలి : ఎస్పీ



నవతెలంగాణ - నారాయణపేట

బ్యాంక్ అధికారులు.. భద్రత ఏర్పాట్లు చేసుకోవాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో ఎస్పీ జిల్లా పరిధిలోని అన్ని బ్యాంకుల అధికారులతో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బ్యాంకుల వద్ద భద్రత పై తగిన సలహాలు భద్రత పరమైన సూచనలు చేశారు. ఇటీవల పలు ప్రాంతాలలో బ్యాంకులలో జరిగిన దొంగ తనాలను ఉద్దేశించి, అలాంటి సంఘటనలు నారాయణపేట జిల్లా నందు జరగకుండా బ్యాంకు అధికారులు తమ బ్యాంకులకు సంబంధించి పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలనే ఉద్దేశంతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బ్యాంకుల లోపల, వెలుపల అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాలు తరచుగా పనిచేస్తున్నాయా లేదా అని చెక్ చేసుకోవాలని సూచించారు. బ్యాంకులలో దొంగతనాలు లేదా మోసాలకు గురయ్యే అవకాశాన్ని అరికట్టేందుకు సెక్యూరిటీ అలారం వ్యవస్థ తప్పనిసరి ఏర్పాటు చేసుకోవాలని, బ్యాంకుల వద్ద ఏటీఎం ల వద్ద సెక్యూరిటీ గార్డ్స్ తప్పకుండా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అధిక మొత్తంలో బ్యాంకులకు నగదు బదిలీ, తీసుకొచ్చే సమయంలో పోలీసుల భద్రత తీసుకోవాలని కోరారు. ఏటీఎం లలో నగదును లోడ్ చేసేటప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని, అక్కడ సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలని సూచించారు. బ్యాంకు అధికారులు ఎమర్జెన్సీ సమయంలో డయల్ 100 లేదా 24/7 నారాయణపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712670399 కి సమాచారం ఇవ్వాలని సూచించారు. బ్యాంకుల వద్ద లోపల ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. బ్యాంకు పరిసరాలలో ఏటీఎం ల వద్ద పెట్రోలింగ్ పెంచడం జరిగిందని, ప్రతి ఏటీఎం బ్యాంకుల వద్ద పాయింట్ బుక్స్ ఏర్పాటు చేసి పోలీసులు ప్రతిరోజు తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. సైబర్ మోసాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించి, సైబర్ నేరాలను అరికట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐలు శివ శంకర్, రామ్ లాల్, రాజేందర్ రెడ్డి, సైదులు, ఎస్ఐ లు, బ్యాంకు మేనేజర్లు, తది తరులు పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన మక్తల్ సీఐ



నవతెలంగాణ - నారాయణపేట

మక్తల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా సిఐ రామ్ లాల్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం శుక్రవారం ఎస్పీ యోగేష్ గౌతమ్‌ను ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీనూతన సీఐకి శుభాకాంక్షలు తెలిపి, సర్కిల్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్ర తలు పరిరక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు.

మహిళా ఉపాధ్యాయుల పాత్ర కీలకం

- జిల్లా విద్యాధికారి గోవిందరాజులు



నవతెలంగాణ - నారాయణపేట

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పీఆర్‌టీయూ టీఎస్ నారాయణపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఓ ప్రైవేట్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి గోవింద రాజులు ముఖ్య అతిథిగా హాజరై జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలల మహిళా ప్రధానోపాధ్యాయు రాళ్లు, కేజీబీవీ ఎస్ఓలను సన్మానించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ విద్యార ంగంలో మహిళా ఉపాధ్యాయినీల పాత్ర కీలకంగా మారిందని, వారి సేవలు వెల కట్టలేనివని అన్నారు. ఆడ పిల్లలు చక్కగా చదువుకొనే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని కోరారు. సమసమాజ నిర్మాణంలో మహిళలకు చక్కని ప్రాధాన్యం ఏర్పడడం మంచిదని తెలిపారు. ఈ సందర్భంగా పీఆర్ టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షులు వై.జనార్దన్ రెడ్డి మాట్లా డుతూ మహిళా టీచర్ల సంక్షేమం కోసంపీఆర్‌టీయూ టీఎస్ ఎ ప్పుడు ముందుంటుందని అన్నారు. అనంతరం మహిళా టీచర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు పీ.నరసింహ రెడ్డి,ఏఎంఓ విద్యాసాగర్, ఏఎంజీఓ ఆంజనే యులు, డీఎస్ఓ భాను ప్రకాష్, యాదయ్య శెట్టి, ఎంఈఓ కృష్ణారెడ్డి, అనిల్ గౌడ్ మహిళా ఎంఈఓ లు గాయత్రి, మనోరంజని, జీసీడీఓ నర్మదా,జీహెచ్ఎంలుఅనురాధ, అన్నపూర్ణ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



నవ తెలంగాణ - ఊట్కూర్

పాఠశాలలో విద్యార్థులకు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించడం వలన విద్యార్థులలో గొప్ప గొప్ప లక్ష్యాలు ఏర్పరచుకొని జీవితంలో వాటిని సహకారం చేసుకునే దిశగా కష్టపడే తత్వాన్ని కృషి చేస్తుందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సింగప్ప, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్‌లు అనురాధ, శివరాణి బాయి అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దపొర్ల గ్రామప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు.కలెక్టర్‌గా సుశాంత్ , జాయింట్ కలెక్టర్‌గా నవదీప్, డీ.ఈ.వోగా మధు సూదన్ , ఎం.ఈ.వో గా మోహన్ సింగ్ , ఎచ్. ఎం గా అవినాష్ , ఇతర విద్యా ర్థులు ఉపాధ్యాయులుగా వ్యవహ రించారు. మండల విద్యాధికారి రాంచంద్రచారి పాల్గొని విద్యార్థులు పాఠాలు బోధిం చడం పట్ల వారిని అభినందించారు. అనంతరం పాఠశాల ప్రధానో పాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల శ్రమను తెలుసుకోవడం వలన విద్యార్థులలో క్రమశిక్షణ పెంపొందడానికి స్వయం పరిపాలన దినోత్సవం ఎంతో దోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణ, షబానా, అశోక్, కావేరి,నిఖిత,గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు , విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులకు రుణమాఫీ చేయాలి

ఊట్కూర్ : తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు.. బ్యాంకులో రెండు లక్షలకు పైగా అప్పు ఉన్న రైతులకు కూడా రెండు లక్షల రుణమాఫీ చేయాలనీ జల సాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్. నర్సింహా శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సంవత్సరం పెట్టుబడులు ,కూలీల రెట్లు ఎక్కు వగా అయినందున పంటల ద్వారా వచ్చిన డబ్బులు అసలుకే సరిపోలేదని పేర్కొన్నారు .పెట్టుబడుల కోసం ప్రయివేటు అప్పులు చేయడంతో వడ్డీలు కట్టలేక రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. గతంలో బీ ఆర్ ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా పూర్తిస్థాయిలో రుణమాఫీ కాక రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు లక్షల పైన ఉన్న రైతులకు రుణమాఫీ చేసి ఆదుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

- వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్



నవతెలంగాణ - నారాయణపేట

ఫర్టిలైజర్ డీలర్లు ప్రభుత్వా నిబంధనలు పాటించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్ అన్నారు. నారాయణపేట మండల పరిధిలోని సింగారం గ్రామ రైతు వేదికలో శుక్రవారం ఫర్టిలైజర్ డీలర్ల దుకాణ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు పాటించని ఫర్టిలైజర్ డీలర్ల పై చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు విక్రయించాలని సూచించారు.

మహిళలు అన్నీ రంగాల్లో రాణించాలి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవ తెలంగాణ - నారాయణపేట

మహిళా సాధికారిత దిశగా.. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం ఎక్స్ రోడ్ దగ్గర గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ సిక్తా పట్నాయక్, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముఖ్య అతిథులు గా హాజరయ్యారు. కలెక్టర్, జిల్లా మహిళా అధికారులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రాలలో జిల్లా స్థాయిలో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరుగుతుందని, శనివారం హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయిలో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళా దినోత్సవాన్ని పండగ వాతావరణంలో చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రతీ మహిళకు వ్యక్తిగత, కుటుంబ జీవితం ఉంటుందని, ఉద్యోగ పరంగా చాలామంది మహిళలు బాధ్యతలను నిర్వర్తిస్తున్నారని చెప్పారు. ఒక మహిళకు మరో మహిళే సపోర్ట్ చేయాలన్నారు. మహిళలంతా చైతన్యమై ఏదైనా అవసరం కలిగిన మహిళకు సాయం అందించాలన్నారు. మహిళా దినోత్సవాన్ని కేవలం రెండు రోజులే కాకుండా నిత్యం చేసుకోవాలన్నారు. ఇతర జిల్లాల మహిళలకు మనం స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. జిల్లా అభివృద్ధికి మహిళా అధికారులు పురుషులతో సమానంగా కృషి చేయాలన్నారు. అందరికీ మహిళా దినోత్సవ శుభాకంక్షలు తెలిపారు. మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ భారత మాత అని ఓ తల్లి పేరిట పోల్చే దేశం మనది అని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి తాను రావడం ఆనందంగా ఉందని అన్నారు. జిల్లాలో జిల్లా పరిపాలన అధికారి(కలెక్టర్) తో పాటు ఆర్డీవో, జెడ్పీ సీ ఈ ఓ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని, కలెక్టరేట్ ఏ ఓ,డీ డబ్ల్యు ఓ, ఇలా జిల్లా అధికారులందరూ మహిళలే ఉన్నారని, ఈ కార్యక్రమాన్ని చూస్తుంటే నారాయణ పేట లో జరుగుతున్నట్లు లేదని, హైద్రాబాద్ రవీంద్రభారతిలో జరుగుతున్న అనుభూతి తనకు కలుగుతుందన్నారు. జిల్లాలోని మహిళా అధికారులు అంకితభావంతో పనిచేస్తారని కొనియాడారు. దేశంలోని మంచినీటి నదులన్నీ మహిళల పేరుతోనే ఉన్నాయని, ఆ నదులన్నీ వెళ్లి కలిసే సముద్రం మగవాడి పేరిట ఉన్నా సముద్రంలో ఉప్పు నీరు ఉంటుందని, అది తాగడానికి రాదని తెలిపారు. ఈ దేశంలో మహిళలకి ఎంతో గౌరవం ఉందని, సాంప్రదాయ మహిళా ఎలా ఉండాలో మన దేశంలోని మహిళను ప్రపంచ దేశాలకు చూపించే స్థాయి మనదే అన్నారు. కట్టు బొట్టు నిండుతనానికి మన భరతమాత నిదర్శనం అన్నారు. ఝాన్సీ లక్ష్మీ, జిజియా బాయి, మొదటి మహిళా టీచర్ అయిన సావిత్రీ బాయిని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నేడు దేశంలో, రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు బాగుండి కుటుంబాలు నిల దొక్కుకుంటున్నాయంటే అది మహిళల వల్లే సాధ్యం అవుతోందన్నారు. స్త్రీ లేకపోతే సృష్టి లేదన్నారు. ఒక ఇంటిని చక్కగా నడిపే వ్యవస్థ ఆ ఇంటి యజమానురాలిదే అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలను మహిళల పేరిటే అమలు చేస్తోందని చెప్పారు. రాజకీయంగా మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కావాలని, రాజ్యసభ,6 చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం ఉండాలని కోరుకునే వాళ్లల్లో తాను ఒకడిని అన్నారు. జిల్లాలోని మహిళలందరికీ తాను ఒక సోదరుడిలా అండగా ఉంటానని భరోసా ఇస్తూ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టర్‌తో పాటు జిల్లా స్థాయి మహిళా అధికారులను అందరినీ శాలువాతో సన్మానించారు. మహిళా దినోత్సవ సందర్భంగా నిర్వహించిన వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు కలెక్టర్‌తో కలిసి జ్ఞాపికలను అందజేశారు. జిల్లా అధికారిణీలకు కలెక్టర్, ఎమ్మెల్యే ప్రశంసా పత్రాలను అందజేశారు. అంతకుముందు కార్యక్రమాన్ని ఉద్దేశించి సభాధ్యక్షురాలు డీడబ్ల్యు ఓ జయ, జెడ్పీ డిప్యూటీ సీఈవో జ్యోతి, ఆర్డీవో మేఘా గాంధీ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ అఖిల ప్రసన్న, డిఆర్డిఓ మొగులప్ప మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో జయసుధ, జీసీడీఓ నర్మద, నారాయణపేట, మక్తల్, మద్దూర్ సీడీపీఓలు, సూపర్ వైజర్లు, అంగన్ వాడీ టీచర్లు, వివిధ శాఖలకు చెందిన మహిళా అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

జాజాపూర్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం..

నారాయణపేట మండలంలోని జాజాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయులకు,మధ్యాహ్న భోజన కార్మికులకు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి, డీఎస్ఓ డీఎస్ఓ ప్రకాష మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకొంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయ బృందము విజయ,మంగళ, మధుసూదన్, భాను ప్రకాష్, లక్ష్మణ్, ప్రతాప్, నరసింహ, నిర్మల, శశిరేఖ, శ్రీదేవి, శిరీష, రఘు రాం రెడ్డి, మధ్యాహ్న భోజన కార్మికురాలు కృష్ణవేణి, ఇందిరా, కవిత, అంజిలమ్మ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - ఊట్కూర్

అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని మండలంలోని మొగ్దుంపూర్ గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం పాఠశాల ప్రధానో పాధ్యాయుడు శివరాజ్, ఉపాధ్యాయులు మహేష్, ఆధ్వ ర్యంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సత్యమ్మను, పాంశాలలో మహి ళా ఉపాధ్యాయులు నర్మద,శ్రీదేవి పాఠశాల స్కావెంజర్ సత్యమ్మ, సంజమ్మ , సీసీ వర్కర్స్ మొన మ్మ, అనిత, పద్మమ్మను శాలములతో ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.





తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవతెలంగాణ - నారాయణపేట

వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. ప్రస్తుతం గ్రామాలలో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం ఎక్స్ రోడ్ వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో అన్ని మండలాల ఎంపీడీవో లు, ఎంపీఓ లు, పంచాయతీ కార్యదర్శులతో యూడీ ఐడీ, ఇందిరమ్మ ఇళ్లు, ఎల్ ఆర్ ఎస్, డీఎస్ఆర్, వీసీ పీసీ, సమ్మర్ యాక్షన్ ప్లాన్ అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్ తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ జిల్లాలోని రెడ్, ఎల్లో యాబి టేషన్స్ లలో పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండి తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుద్ధ్యం పరంగా మెరుగైన సేవలను అందించాలన్నారు. జిల్లాలోని మాగనూర్, ఉజ్జెల్లి, కొల్పూర్, అడవి సత్యవార్, ఐనాపూర్, తంగిడి, కుసుమూర్తి గ్రామాల్లో తాగునీటి పరిస్థితి ప్రస్తుతం ఎలా ఉందని ఆయా గ్రామాల కార్యదర్శులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మండల అధికారులు సైతం రోజూ గ్రామాల్లో పర్యటించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన యూడీఐడి పోర్టల్ పై గ్రామ సభలలో అవగాహన కల్పించాలన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కా రానికి కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని, కాల్ సెంటర్ల నుంచి దరఖాస్తు దారులందరికి ఫోన్ చేసి ఫీజు చెల్లించేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. రోజూ వారీగా ఎల్ ఆర్ ఎస్ ఫీజు లక్ష్యాన్ని నిర్దేశించుకుని టార్గెట్ ను పూర్తిచేయాలని ఆదేశించారు. జిల్లాలోని సింగారం, మరికల్, ఊట్కూరు లలో పెద్ద సంఖ్యలో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు న్నాయని, ఆయా గ్రామాల కార్యదర్శులతో పాటు ఎంపీడీఓ లు టార్గెట్ ప్రకారం ఫీజు వసూలు చేయాలన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలలో ఎల్ఆర్ఎస్ ఫీజు వసూళ్లు ఆశాజనకంగా ఉన్నాయని, కానీ గ్రామీణ ప్రాంతాలలో సరిగ్గా లేవని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. గ్రామాల్లో ఉపాధి హామీ పనుల్లోనూ వేగం పెంచాలని సూచించారు. అంతకుముందు స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్ యూడీ ఐ డీ, ఇందిరమ్మ ఇండ్లు, ఎల్ ఆర్ ఎస్, డీ ఎస్ ఆర్, వీసీ పీసీ, సమ్మర్ యాక్షన్ ప్లాన్ అంశాలపై ఎంపీడీఓ లు, ఎంపీఓ లు, పంచాయతీ కార్యదర్శులతో చర్చించారు. అంశాల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను గడువులో చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మొగులప్ప, డిపిఓ కృష్ణ, జెడ్పి డిప్యూటీ సీఈవో జ్యోతి, డీడబ్ల్యూ ఓ జయ తదితరులు పాల్గొన్నారు.

రైతులపై రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

- బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాసుహనుమంతు నాయుడు



నవతెలంగాణ - ధరూర్

నెట్టెంపాడు లిఫ్ట్ కింద 104 ప్యాకేజీలో సాగు నీరు అందక పంటలు ఎండిపోతున్నాయని జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం కేటీ దొడ్డి మండలం కొండాపురం, గువ్వలదిన్నె, వెంకటాపురం, ఈర్ల బండ, గంగాన్ పల్లి, ఇర్కి చేడు గ్రామాలకు ర్యాలంపాడు రిజర్వాయర్ నుంచి 104 ప్యాకేజ్ కింద సాగునీరందక ఎండిపోతున్న పంట పొలాలను డీ ఈ . రామ్ కిషోర్, చివరి ఆయకట్టు రైతులుతో కలిసి ఆయన పరిశీలించారు. ఫోన్‌లో ఎస్ ఈ .రహీముద్దీన్‌తో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంటనే 104 ప్యాకేజ్ కింద చివరి ఆయకట్టు వరకు నీటిని విడుదల చేయాలని కోరారు. నెట్టెంపాడు లిఫ్ట్ లోని 104 ప్యాకేజీ కింద సాగునీరు అందక ఇప్పటికే వందల ఎకరాలు ఎండి పోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. 104 కాలువ ప్యాకేజీ చివరి ఆయకట్టుకు నీళ్లు అందడం లేదన్నారు.. రైతులు వినతి పత్రం ఇచ్చిన ఎందుకు ఇంత నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. సాగు నీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చివరి దశకు చేరుకున్న పంటలకు నీళ్లు వదిలేందుకు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. రెండు రోజుల్లో కాలువలకు నీరు వదలకుంటే బీ.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు చేస్తామని హెచ్చరించారు. పరిపాలన చేతగాక.. ఇచ్చిన హామీలను నెరవేర్చలేక సీఎం నోటికొచ్చినట్లు కేసీఆర్‌ను, బీఆర్ఎసను విమర్శిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మోనేష్, నూర్ పాషా, మల్దకల్ మండల నాయకులు డీ.శేఖర్ నాయుడు, వెంకటేష్ నా యుడు, బీచుపల్లి, ఎస్.రాము నాయుడు, గంజిపేట రాజు, బాసు గోపాల్, కొళాయి భాస్కర్, తిరుమలేష్, కృష్ణ రెడ్డి, కిష్టప్ప, ముని మౌర్య, నక్క రవి, సామేలు, అంజనేయులు, శ్రీను, జగదీష్, అంజి, రాజా రెడ్డి, నరేష్, చిన్న ప్రహ్లాద్, శ్రీనివాసులు, సుధాకర్, కృష్ణ గౌడ్, డీఆర్ నాయుడు, నల్లగట్ల రాముడు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ ..



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

మల్దకల్ మండలంలోని బిజ్వారం గ్రామంలో శుక్రవారం ఎస్సీ కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. విద్యార్థులు ఎంఈఓగా, ఉపాధ్యాయులుగా పాఠశాలకు రావడం పలువురిని ఆకట్టుకుంది. డీఈవోగా అభిషేక్, ఎంఈఓ అఖిల్, హెచ్ఎం శ్రావణి, ఉపాధ్యాయులుగా సింధు, ప్రేమలత, లలిత, మాళవిక, నిక్షిత, అమృతలు వ్యవహరించారు. పాఠశాల హెచ్ఎం బీ. నాగరాణి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి, ఉన్నతస్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్ ఎం మల్లికార్జున్, జాకీర్, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి : ఎస్‌కేఎం



నవతెలంగాణ - ధరూర్

రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, నూతన జాతీయ మార్కెటింగ్ ముసాయిదాను రద్దు చేయాలని సం యుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే ఎం) జాతీయ కమిటీ పిలుపులో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీ గోపాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, నూతన జాతీయ మార్కెటింగ్ విధానాన్ని రద్దు చేయాలని, మూడు వ్యవసాయ చట్టాలను మళ్లీ అమల్లోకి తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతు ందన్నారు. విద్యుత్ సవరణ బిల్లుని రైతు సంఘాలతో చర్చించకుండా పార్ల మెంటులో ప్రవేశపెట్టనని రాతపూర్వకంగా హామీ ఇచ్చి వాటిని తుంగలో తొక్కిం దన్నారు. ఈ కార్యక్రమంలో రైతాంగ సమితి జిల్లా నాయకులు నాగరాజు, వెంక టప్ప, సీతారాములు, కిష్టప్ప , కృష్ణ , తిమ్మారెడ్డి, సోమిరెడ్డి , రైతులు తదితరులు పాల్గొన్నారు.

అహల్యాబాయి హోల్కర్‌కు ఘన నివాళి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ఎస్ వీ ఎం డిగ్రీ, పీజీ కళాశాల గద్వాల, అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక్ మహాసంఘ్(ఏబీఆర్ఎస్ఎం) ఆధ్వర్యంలో అహల్యాబాయి హోల్కర్ త్రి శతాబ్ది జయంతి ఉత్సవాలను ఎస్ వీ ఎం డిగ్రీ, పీజీ కళాశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎస్ వీ ఎం కళాశాల ప్రిన్సిపాల్ జీ. నాగరాజు అధ్యక్షతన ఈ నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీజీ సెంటర్ గద్వాల ప్రిన్సిపాల్ డా. చవ్వా వెంకట్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. మూడు శతాబ్దాల క్రితమే గొప్ప పరిపాలనా దక్షురాలిగా భారతీయ మహిళల ధీరత్వాన్ని పరాయి రాజులకు రుచి చూపించిన వీరవనిత అని కొనియాడారు. విద్యార్థులు మహారాణి అహల్యాబాయి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని క్రమశిక్షణతో పెరిగి, విద్యాజ్ఞానం గడించి తమ లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. దేశం కోసం, ధర్మం కోసం ప్రాణాలు అర్పించిన త్యాగధనుల బాటలో నడిచి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, దేశానికి మంచి పేరును తీసుకు రావాలని హితవు పలికారు. ఈ కార్యక్రమ వక్తగా డా.మంగళగిరి శ్రీనివాసులు, సహాయ ఆచార్యులు పాల్గొని అహల్యా బా యి జీవితం, పాలనదక్షత, సమాజ చైతన్యం, ఆమె తీసుకున్న నిర్ణయాలు తదితర విషయాలను సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.మహేందర్, టి. రాజు, తేజ, విద్యార్థి నాయకుడు భాస్కర్, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



నవతెలంగాణ - ధన్వాడ

ఉపాధి హామీ పథకం కింద పాతపల్లి నుంచి సెంట్రల్ నర్సరీ దాకా రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం ప్రారంభించారు. పాతపల్లి రైతులు రోడ్డు వేస్తే రైతులకు నాలుగైదు గ్రామాల ప్రజలకు నారాయణపేట జిల్లా వ్యవసాయ మార్కెట్ చేరుకోవడానికి తక్కువ సమయంలో వెళ్లవచ్చని రైతులు నారా యణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఎమ్మెల్యే స్పందించి రోడ్డు నిర్మాణంపై ఉన్నత అధికారులను ఆదేశించి రోడ్డు ఎస్టిమే షన్‌కు రూ.22 లక్షలు మంజూరు చేశారు. శుక్రవారం నారాయణపేట ఎమ్మె ల్యే పీ ఏ మాధవరెడ్డి , ధన్వాడ మండల అధికారి ప్రకాష్ , మండల టెక్నికల్ అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శి , గ్రామ నాయకులు , గ్రామస్తులు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ మాజీ సర్పంచ్ జీ. కృష్ణయ్య , టేరప్ప , తిమ్మయ్య , గ్రామ ఉపాధి కూలీలు, మెట్టు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జోగులాంబ-గద్వాల
శనివారం | మార్చి 08, 2025 | www.navatelangana.com

మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- నియోజకవర్గ మహిళలకు అన్నివేళల అండగా ఉంటా
- గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రంలోని గద్వాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రపంచ అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు పురస్కరించుకొని ఎమ్మెల్యే సతీ మణి బండ్ల జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహి ంచారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. మహిళా దినోత్సవం వేడు కలు సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి మహిళలతో చిన్నారితో కలిసి కేక్ కటింగ్ చేసి మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. వివిధ పాఠశాల చిన్నారులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు,నత్య ప్రదర్శనను, చిన్నారులను మంత్రి వఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి, ఎమ్మెల్యే ఎమ్మెల్యే సతీమణి, ఎమ్మెల్యే మాతృమూర్తి తిలకించారు. అనం తరం ఎమ్మెల్యే సతీమణి చేతుల మీదుగా వివిధ రంగాలలోని మహిళా ఉద్యో గులకు శాలువాలు కప్పి జ్ఞాపికతో ఘనంగా సత్కరి ంచారు. ఎమ్మెల్యే దంపతులను, అంగన్వాడీ టీచర్లను,ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, మహిళా సమాఖ్య సభ్యురాలు గజమాలతో ఘనంగా సత్కరి ంచారు. ఈ సందర్భంగా మంత్రి, ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలందరికీ ముందుగా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నాయకత్వంలో మహిళలకు పెద్దపీట వేసి మహిళల అభివృద్ధికి అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందని, మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణించడం జరుగుతుందన్నారు. . ఎమ్మెల్యే సతీమణి మాట్లాడుతూ గద్వాల ఎమ్మెల్యే మహిళల పై ప్రత్యేక దృష్టి గురించి మహిళలు కూడా సమాజంలో అన్ని రంగాల్లో రాణించాలన్నారు. పాఠ శాల విద్యార్థులకు సైకిల్ పంపిణీ, స్టడీ మెటీరియల్ పంపిణీ , డీఎస్సీ వంటి పోటీ పరీక్షలలో దూర ప్రాంతాలకు వెళ్లి శిక్షణ పొందడానికి మహిళలకు ఇబ్బంది అవుతుందని చెప్పి ప్రత్యేకంగా సొంత ఖర్చులతో గద్వాల ప్రాంతంలోని వారికి ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమత సేవాసమితి మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ల శిక్షణ అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ రంగాల ఉద్యోగులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళలు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు, బాలికలపై.. జరుగుతున్న హింసను అరికట్టాలి : సీఐటీయూ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

మహిళలు, బాలికలపై జరుగుతున్న హింసను అరికట్టి సమానపనికి సమాన వేతనం అమలు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పద్మ డిమాండ్ చేశారు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 20వ శతాబ్దం ప్రారంభంలో క్రూరమైన దోపిడీ , అమానవీయ పని పరిస్థితులకు సామ్రాజ్యవాద యుద్ధాలకు వ్యతిరేకంగా తమకు ఓటు హక్కు కావాలని డిమాండ్‌తో మహిళా కార్మికులు చేసిన పోరాట ఫలితంగానే మహిళా దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. నేడు పెట్టుబడుదారులు, కార్పొరేట్ శక్తులు, మహిళా దినోత్సవ ప్రాధాన్యాన్ని తెలియజేయకుండా సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలు, బాలికలపై జరుగుతున్న హింసను అరికట్టడంలో దారుణంగా విఫలమయ్యాయని విమర్శించారు. మహిళలను శ్రమ దోపిడీ చేసి సమానత్వాన్ని ఇవ్వజూప నిరాకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పనిప్రదేశాలలో మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులను అరికట్టడంలో తాత్కాలిక ఉపశమన చర్యలు తప్ప దీర్ఘకాలిక ప్రణాళికల రూపొందించడం లేదని విమర్శించారు. అన్ని రంగాలలో మహి ళలకు సమాన పనికి సమాన వేతనాన్ని అమలు చేయకుండా, లింగవివక్ష తొలగించకుండా , మహిళా రిజర్వేషన్లను అమలు చేయకుండా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలకు మహిళా దినోత్సవాన్ని జరిపే అర్హత లేదన్నారు. నాటి పోరాట స్ఫూర్తితో మహిళలోకం విస్తృతమైన ప్రజా ఉద్యమాల ద్వారా ప్రజాతంత్ర హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో నాయ కులు సునీత , పుష్పవతి , రాధా, లక్ష్మి , పద్మ , సారిక , అభేదా, సరస్వతి, సునీత , సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ, జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ పాల్గొన్నారు.

ఉపాధి పనులను వేగవంతం చేయాలి

- కలెక్టర్ బీ. ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలో ఉపాధి హామీ పనులను వేగవంతం చేసి నిర్దేశిత లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ బీ.ఎం.సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐ.డీ.ఓ.సీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలో జరుగుతున్న ఉపాధి హామీ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా లేబర్ టర్న్ఔట్, ఇంజినీరింగ్ పనులు, మెటీరియల్ కంపోనెంట్ తదితర అంశాలను సమీక్షించి, ఆయా పనుల పురోగతిపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం కింద కేటాయించిన లక్ష్యాలను వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ప్రస్తుతం సాగు సీజన్ కాకపోవడం, వేసవి తీవ్రంగా ఉండడం కారణంగా గ్రామాల్లో కూలీల అందుబాటు ఎక్కువగా ఉంటుందని, ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామాలకు వెళ్లి కూలీలను చైతన్యవంతం చేసి ఉపాధి హామీ పనుల్లో పాల్గొనేలా చూడాలని సూచించారు. ఎంపీడీవోలు గ్రామ పంచాయతీ వారీగా లేబర్ మొబిలైజేషన్ ఎక్కువగా ఉన్న, మెటీరియల్ కంపోనెంట్ అధికంగా ఉన్న పనులకు ప్రాధాన్యత ఇచ్చి ప్రణాళికాబద్ధంగా లక్ష్యాలను సకాలంలో పూర్తిచేయాలని సూచించారు. ప్రస్తుతం కొనసాగుతున్న పనులను, కంప్యూటరైజ్ చేయాల్సినవి, పూర్తయినవి, పెండింగ్‌లో ఉన్నవి వంటి వివరాలతో సమగ్ర నివేదిక సిద్ధం చేసి సమర్పించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పెండింగ్ పనులన్నింటినీ ప్రాధాన్యతతో పూర్తిచేయాలని ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశించారు. ప్రతి రోజు గ్రామాల వారీగా పనుల పర్యవేక్షణ జరుగుతూ ఉండాలని, మండల స్థాయి అధికారులు అందుకు ప్రత్యేకంగా కృషి చేయాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, అధికారులంతా సమన్వయంతో పనిచేసి ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచేందుకు ప్రత్యేకంగా కృషి చేయాలన్నారు. పనుల అమలులో పారదర్శకత ఉండేలా చూసి, కూలీల వేతన చెల్లింపులు వాయిదా పడకుండా వందశాతం సకాలంలో జరగాలని స్పష్టంగా సూచించారు. ప్రతివారం నిర్దేశించిన లక్ష్యాలను తప్పకుండా చేరుకోవాలని, పనుల పురోగతిని స్వయంగా సమీక్షిస్తానని కలెక్టర్ తెలిపారు.పనుల అమలు నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా లేకుంటే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఇన్‌చార్జ్ డీపీఓ నాగేంద్రం, ఎంపీడీఓలు, డీఈలు, ఏపీఎంలు,ఏఈలు, ఈసీలు, అధికారులు పాల్గొన్నారు.

రైతులకు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలి

- జిల్లా వ్యవసాయాధికారి సక్రియానాయక్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

పురుగు మందులను కొనుగోలు చేసే రైతులకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని జిల్లా వ్యవసాయాధికారి సక్రియా నాయక్ సూచించారు. పురుగు మందుల డీలర్లకు శుక్రవారం క్రిమిసంహార మందులను ఆన్‌లైన్‌లో వివరాలను పొందుపరిచే విధంగా పురుగు మందుల డీలర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసా యాధికారి మాట్లాడుతూ క్రమం తప్పకుండా ప్రతి డీలరు తప్పని సరిగా వారు రైతులకు అమ్ముతున్న పురుగుమందుల వివరాలు ఆన్‌లైన్లో నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా, స్టాక్, స్టాక్ బోర్డు లు ప్రతి రోజు పొందుపరిచి, మందులను కొనుగోలు చేసు రైతులకు రసీదు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ప్రతాప్ కుమార్, ధరూర్ మండల వ్యవసాయాధికార శ్రీలత, గట్టు మండల వ్యవసాయాధికారి హన్మంత్ రెడ్డి, గద్వాల మండల డీలర్లు పాల్గొన్నారు.

లే అవుట్ల క్రమబద్ధీకరణను.. సద్వినియోగం చేసుకోండి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

అనధికార లేఔట్ల క్రమబద్ధీకరణకు ఈ నెల 31వ తేదీలోగా చేసుకుంటే 25 శాతం రాయితీ, అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పిం చాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు సంబంధిత అధికారులతో కలిసి లేఅవుట్‌ల క్రమబద్ధీకరణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్‌కు జిల్లాలో మొత్తం 46,739 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, ఇం దులో 14,241 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో ఎల్ -1 అధికారులు పరిశీలించి సక్రమంగా ఉన్నందున డబ్బులు కట్టెందుకు కోరడం జరిగిందన్నారు. ఇందులో ఇప్పటి వరకు 254 మంది మాత్రమే డబ్బులు కట్టగా మిగతావారు కట్టాల్సి ఉందని తెలిపారు.మార్చి 31వ తేదీ వరకు క్రమబద్ధీకరణ చేసుకుంటే వీరికి చెల్లించాల్సిన రుసుంలో 25శాతం మినహాయింపు ఉన్నందున, వెంటనే సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి అందరితో డబ్బులు కట్టించే విధంగా చూడాలన్నారు.వివాదాలు లేని భూములను ఎల్-1 అధికారి ఒక్కరూ మాత్రమే పరిశీలించడం జరుగుతుందని, ప్రభుత్వ భూములు, బఫర్ జోన్లలో ఉన్న భూములను ఎల్-1, ఎల్-2,ఎల్-3 అధికారులైన రెవెన్యూ, పంచాయతీ సెక్రెటరీ, ఏఈలు క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. వివాదాలు లేని ప్లాట్లకు పరిశీలన అనంతరం వారం రోజులలో రిజిస్ట్రేషన్ ఉత్తర్వులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ నెల 31వ తేదీ వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25శాతం రాయితీ పొందే విధంగా మున్సి పాలిటీలలో గ్రామ పంచాయతీలలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.క్రమబద్ధీకరణ పనులను అధికారులు యుద్ధ ప్రాతిపదిక చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి నాగేంద్రం, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్‌లు తదితరులు పాల్గొన్నారు.



నీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టండి

- కలెక్టర్ బీ.ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా వ్యాప్తంగా వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ బీ.ఎం.సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ లో మండ లాల వారీగా తాగునీటి సరఫరాపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు, మున్సిపల్ పరిధిలో తాగునీటి సరఫరా మెరుగుపరిచేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగునీటి డిమాండ్, సరఫరా సమతుల్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో తాగునీటి సరఫరా ప్రభావితం కాకుండా బల్క్ వాటర్ సప్లై, ఓహెచ్ఎస్ఆర్, సింగిల్ ఫేజ్ చేతిపంపులు, ప్రైవేట్ బోర్ వెల్స్, ట్యాంకర్లు వంటి అన్ని మార్గాలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని ఆదేశించారు. ఎక్కడైనా నీటి కొరత ఏర్పడినట్లయితే తక్షణమే స్పందించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి నిరంతరం తాగునీటిని అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. గ్రిడ్ ఇంజినీర్లు సమర్థంగా పనిచేయాలని, పీడబ్ల్యూఎస్ మోటార్లు, పైప్‌లైన్లను పూర్తిగా పరిశీలించి మరమ్మతులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. తరచుగా లీకేజీలు ఉన్న ప్రాంతాలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరా కోసం దరఖాస్తు చేసిన వివరాలను ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ అందించాలని అన్నారు. ముఖ్యమైన నీటి కొరత ఉన్న ప్రదేశాల్లో గ్రామ పంచాయతీ నిధులను వినియోగించి తక్షణ చర్యలు తీసుకోవాలని, నీటి సరఫరా కోసం అవసరమైన చోట బూస్టర్‌లను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. నీటి నాణ్యతను పరీక్షించి, సరిపడా క్లోరినేషన్ నిర్వహించాలని అన్నారు. ప్రైవేట్, వ్యవసాయ బోర్ వెల్స్‌ను కూడాబ్యాకప్ ప్రణాళికగా సిద్ధం చేయాలని తెలిపారు. స్వయంగా ఫీల్డ్ విజిట్ చేస్తా నని, ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు,ఏఈలు పరస్పర సమన్వ యంతో నీటి సరఫరా వ్యవస్థను పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఇన్‌చార్జ్ డీపీఓ నాగేంద్రం, ఈ.ఈ గ్రిడ్ పరమేశ్వరి, ఈ.ఈ ఇంట్రా శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు యూడీఐడీ కార్డులు : కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

దివ్యాంగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి దివ్యాంగునికి సదరం సర్టిఫికెట్ కు బదులుగా యూనిక్ డిజెబిలిటీ ఐడీ (యూడీఐడీ) కార్డును కేటాయించాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో దివ్యాంగులకు యూనిక్ డిజెబిలిటీ ఐడెంటిటీ కార్డు (యూడీఐడీ) జారీ విధానంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగులకు ఉద్యోగ, ఉపాధి, విద్య, పెన్షన్ల కోసం దేశవ్యాప్తంగా ప్రయోజనం పొందే విధంగా సదరం సర్టిఫికెట్‌కు బదులు యూనిక్ డీసేబులిటీ ఐడీ కార్డును ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్డు దేశవ్యాప్తంగా ఉపయోగ పడుతుందని తెలిపారు. మార్చి 2025 నుంచి 21 రకాల అంగవైకల్యాలకు సంబంధించి యూడీ ఐడీ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.ఇంతకుముందు సదరం క్యాంపుల ద్వారా ఏడు రకాల అంగవైకల్యాలకు మాత్రమే సర్టిఫికెట్లు జా రీ చేయబడేవని అన్నారు. ఇకనుంచి సదరం బదులు యూడీఐడీ పోర్టల్‌లో లబ్దిదారులు స్వయంగా లేదా మీ సేవ కేంద్రాల ద్వారా పూర్తి వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులకు యూడీఐడీ కార్డులు స్పీడ్ పోస్ట్ ద్వారా నేరుగా దివ్యాంగుల చిరునామాకు చేరుతాయన్నారు. లేదా స్వయంగా ఆన్ లైన్ లో డౌన్లోడ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఇప్పటికే సదరం సర్టిఫికెట్ ఉన్న దివ్యాంగులు తెలంగాణ రాష్ట్రంలో పెన్షన్, ఇతర ప్రయోజనాలను రాష్ట్రంలో యధావిధిగా పొందగలుగుతారని, అయితే ఇతర రాష్ట్రాల్లో ఏదైనా సౌకర్యం పొందాలంటే యూడీఐడీ కార్డు తప్పనిసరి అని అన్నారు. మార్చి 1, 2025 నుంచి కొత్తగా దరఖాస్తు చేసుకునే వారు యూడీఐడీ పోర్టల్ www.swavlambancard.gov.in ద్వారానే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఇకపై సదరం సర్టిఫికేట్ జారీ చేయబోరని తెలిపారు. తాత్కాలిక అంగ వైకల్యం ఉన్న దివ్యాం గులు తమ సదరం సర్టిఫికెట్ రెన్యువల్ చేసుకునే టప్పుడు విధిగా యూడీఐడీ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. జిల్లాలోని మీసేవ కేంద్రాల నిర్వాహకులు, యూడీఐడీ దరఖాస్తుల నమోదుపై అవగాహన కల్పించాలని సూచించారు. దివ్యాంగులకు సమర్థవంతంగా సేవలను అందించినట్లయితే అర్హులైన ప్రతి దివ్యాంగుడు ప్రభుత్వ పథకాలను సులభంగా పొందేందుకు యూడీఐడీ కార్డు ఉపయోగపడుతుందని తెలిపారు. మండలాల్లో ఎంపీడీవోలు, ఎంపీఎంలు దివ్యాంగులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, డీ.డబ్ల్యూ.ఓ. సునంద, మెడికల్ సూపరింటెండెంట్ డా. ఇందిర, ఇన్‌చార్జ్ డీపీఓ నాగేంద్రం, ఎంపీడీవోలు, ఏపీఎంలు, మీసేవ కేంద్రాల నిర్వాహకులు, వీఓఏలు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆదర్శంగా నిలవాలి : ఎస్పీ టీ. శ్రీనివాసరావు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

మహిళలు తమ విధులలో గొప్పగా రాణిస్తూ అందరికీ ఆదర్శంగా నిలవాలని ఎస్పీ టి .శ్రీనివాసరావు అన్నారు. శనివారం అంతర్జతీయ మహిళా దినోత్సవం మార్చి-8 ను పురస్కరించుకొని శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయం లోని జిల్లా ఎస్పీ మహిళ అధికారులలో ప్రత్యేక సమావేశం అయ్యారు. ఈ సంధ్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో ఎస్ఐ నుంచి హోమ్ గార్డ్ అధికారివరకు మహిళా అధికారులు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని అన్నారు. మహిళలు బయటకు రాని కాలంలో రుద్రమ దేవి లాంటి వారు రాజ్యాలను పాలించారని, సరోజని దేవి లాంటి వారు స్వతంత్ర ఉద్యమంలోపాల్గొన్నారని, మహిళలకు రాజకీ యాలు అంటే తెలియని కాలంలో ఇందిరా గాంధీ గారు దేశాన్ని పాలించారని, జిల్లాకు సైతం కలెక్టర్,ఎస్పీ గా వచ్చిన మహిళ అధికారులు మహిళలందరికీ ఆదర్శంగా నిలిచారని గుర్తు చేశారు. ఇప్పుడున్న మహిళ అధికారులు గ్రామీణ ప్రాంతం నుంచి ఏంతో కష్టపడి ఈ స్థాయి వరకు వచ్చారని ఎందరో మహిళలకు రోల్ మోడల్‌గా నిలుస్తున్నారని అన్నారు. ప్రతి మహిళ తమ కాళ్ల మీద తాము నిలబడుతూ ఇంట బయట చక్కగా రాణించగలగాలని, మహిళలు ఎందు లోనూ తక్కువ కాదని అన్నారు. పోలీస్ స్టేషన్ అంటే ఇప్పటికి చాలా మంది మహిళలు బయపడుతారని ఆ భయాన్ని తొలగించాలని , ప్రజలలో పోలీస్ పై మరింత నమ్మకాన్ని కల్గించాలని తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పలువురికి ఆదర్శంగా నిలవాలని ఎస్పీ సుచించారు. పోలీస్ ఉద్యోగం రావాలంటే ఏంతో అదృష్టం ఉండాలనీ , రాజ్యాంగం కల్పించిన గురుతర బాధ్యతను పారదర్శకంగా అమలయ్యేలా విధులు ఉండాలనీ , మహిళ అధికారులు జిల్లా పోలీస్ పేరు ప్రతిష్టను మరింత పెంచేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ఎస్పీ మహిళల చేత కెక్ కట్ చేయించి మహిళా అధికారులందరికీ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సాయుధ దళ డీ.ఎస్పీ నరేందర్ రావు, ఎస్బీ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, అర్ ఐ వెంకటేష్, ఐటీ, డీసీ ఆర్బీ, ఎస్బీ ఇన్‌చారీ ఎస్ఐ రజిత, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల మహిళ పోలీస్ అధికారులు, అన్ని విభాగాల పోలీస్ అధికారులు, భరోసా సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు



నవతెలంగాణ - గట్టు

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు శుక్రవారం కొనసాగాయి. మూడో రోజు ఫస్ట్ ఇయర్ విద్యార్థులు జనరల్ 277 మంది విద్యార్థులకు 271 మంది విద్యార్థులు హాజరయ్యారు. అలాగే ఒకేషనల్ విద్యార్థులు 60 మంది విద్యార్థులకు 54 మంది విద్యార్థులు హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ కె హెచ్ డీ రాజు , డిపార్ట్మెంట్ ఆఫీసర్ కాశీ విశ్వనాథ్ తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని ఫ్లయింగ్ స్కాడ్ తనిఖీ చేశారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



నవతెలంగాణ - గట్టు

మండలంలోని బలిగెర గ్రామం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు దినవతి ఆధ్వర్యంలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యా యులుగా వ్యవహరించి తరగతి గదులలో విద్యార్థులకు పాఠాలు బోధించారు. కలెక్టర్‌గా ఐశ్వర్య, డీఈఓగా జానకి , ఎం ఈ ఓ గా రాఘవేంద్ర , హెచ్ఎంగా లలిత , మరి కొందరు విద్యార్థులు, ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

13న మినీ లక్ష డప్పులు.. వెయ్యి గొంతులు మహాకళా ప్రదర్శన



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

శుక్రవారం గద్వాల పట్టణంలోని స్థానిక పాత ఎంపీడీవో కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల సమావేశం ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జాతీయ సీనియర్ నాయకులు కొంకల భీమన్నమాదిగ హాజరై మాట్లాడుతూ ఈ నెల 13న గద్వాల జిల్లా కేంద్రానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ హాజరుకానున్నారని, జిల్లాలో లక్ష డప్పులు వెయ్యి గొంతులు మినీ మహాకళా ప్రదర్శనలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం జిల్లాలో అలంపూర్, గద్వాల నియోజకవర్గాలలో దళితులపై జరుగుతున్న హత్యలు హత్యా కాండలు, దాడులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల నిర్లక్ష్యంపై అధికారులతో ప్రత్యేక చర్చలో మందకృష్ణ మాదిగ పాల్గొంటారని పేర్కొన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా కన్వీనర్ అయిజ రాజు మాదిగ, అశోక్ మాదిగ, కన్నా మాదిగ, చింతరేవుల ఆంజినేయులు, ఎంఆర్పీఎస్ జిల్లా కో కన్వీనర్ గంజిపేట పరుశరామ్, గట్టు మండల అధ్యక్షులు బలగేరి ఏసన్న మాదిగ, అమరావయి తిమ్మన్నా, ఎంఎస్ఎఫ్ జిల్లా బాధ్యులు కోళ్ల మహేష్ మాదిగ, సవరన్నా, బీ రాజు మాదిగ, రమేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



నవతెలంగాణ - గట్టు

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం గట్టు మండల పరిధిలోని బస్వాపూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు చంద్రకాంత్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో వంటఏజెన్సీ సహాయకులుగా పనిచేస్తున్న అంజనమ్మ, భాగ్యమ్మలను సన్మానించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ మహిళల గురించి ఎంత చెప్పినా తక్కువేనని, మహిళలు దేశానికి ఆదర్శమని, మహిళలు లేకుంటే సృష్టే లేదని ఆయన తెలిపారు. మనం ఎప్పుడు కూడా మహిళలను గౌరవించాలని సూచించారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లకి భూమి పూజ

నవతెలంగాణ - తిమ్మాజిపేట



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. మండలంలోని ఇప్పలపల్లి గ్రామంలో ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైన సందర్భంగా శుక్రవారం ఇందిరమ్మ ఇండ్లకు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి హాజరై భూమి పూజ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మా ప్రజా పాలన ప్రభుత్వంలో నిరుపేదలైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేసి నిర్మించే బాధ్యత తీసుకుంటుందని ఎమ్మెల్యే అన్నారు. ప్రజల కోసం నిరంతరం శ్రమించే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు ఎంపీడీవో లక్ష్మీదేవి హౌసింగ్ ఏఈ రాజవర్ధన్ రెడ్డి పార్టీ మండల అధ్యక్షులు వెంకటరామిరెడ్డి నాయకులు చిలుక వివేక్ రెడ్డి రవీందర్ రెడ్డి భాస్కర్ రెడ్డి ముబారక్, శ్రీనివాస్ రెడ్డి, అశోక్ రెడ్డి, దామోదర్ రెడ్డి బైరాపాగా రాజు, చెన్ రెడ్డి, తదితరులు వున్నారు.

మహిళలు తనపై తనకు నమ్మకంతో ముందుకెళ్లాలి

- ఏవో ప్రియదర్శిని

నవతెలంగాణ-వంగూరు



మహిళలు అన్ని రంగాలలో ప్రతిభ చాటడంతో పాటు మహిళలు తనపై తనకు నమ్మకంతో పట్టుదల ముందుకు సాగాలని వారు తెలిపారు. చెడు అలవాట్లతో పాటు ఉచితంగా డబ్బులు సంపాదించాలనే ఆలోచన లేకుండా పట్టుదలతో, నమ్మకంతో ప్రతి ఇంటిలో ఉన్న ఆడపిల్ల ఉద్యోగం సాధించాలనే కృషితో ముందుకు సాగాలని కోరారు. అదేవిధంగా మహిళలకు రక్షణ కల్పించడంలో ఆచరణ పెట్టడంలో మాత్రం ప్రభుత్వాలు కానీ, అధికారులు కానీ నిర్లక్ష్యం వహిస్తున్న ధోరణి చాలా సందర్భాలలో కనిపిస్తుందన్నారు.

జిల్లా బీసీ సంక్షేమ అధికారి సస్పెండ్

వనపర్తి : విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం కారణంగా జిల్లా బీసీ సంక్షేమ అధికారి బీరం సుబ్బారెడ్డిని కలెక్టర్ ఆదర్శ్ సురభి విధుల నుంచి సస్పెండ్ చేశారు. ప్రభుత్వ నిధుల దుర్వినియోగం, ఇతర ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ప్రాథమిక విచారణ జరిపి, ఆరోపణలు వాస్తవమని తేలడంతో శుక్రవారం బీరం సుబ్బారెడ్డిపై కలెక్టర్ సస్పెన్షన్ వేటు వేశారు. ప్రస్తుతం బీరం సుబ్బారెడ్డి నిర్వహిస్తున్న బీసీ సంక్షేమ శాఖ అధికారి, గిరిజన సంక్షేమ శాఖల పూర్తి అదనపు బాధ్యతలను డీఆర్డీఓ ఉమాదేవికి అప్పగించారు.

కళ్యాణ లక్ష్మిలో తొలం బంగారం ఎక్కడ?



నవతెలంగాణ- కొల్లాపూర్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఇవ్వడంలో తులం బంగారం ఎవరికి ఇచ్చారని శుక్రవారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో భారత రాష్ట్ర సమితి జిల్లా ఎస్సీ సేల్ అధ్యక్షులు డీకే మాదిగ ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఒక్క లక్ష 116 లు ఇస్తుండగా ఎన్నికల ముందు కాంగ్రెస్ ఒక్క నెల ఆగితే లక్ష 116తో పాటు తులం బంగారు ఇస్తానని మాట ఇచ్చి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మహిళా సమాజాన్ని మోసం చేశాడని తీవ్రంగా విమర్శించారు. 420 హామీలు ఆరు గ్యారెంటీలు ఇచ్చారు. ఒక పథకం కూడా అమలు కాలేదు. 18ఏండ్లు నిండిన ఆడబిడ్డలకు 2500 నిరుద్యోగ భృతి కింద 4000 అందించి మాట నిలుపుకోవాలన్నారు లేదంటే రాబోయే రోజుల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.

దుందుభి నదిపై నూతన బ్రిడ్జి

తాడూర్ : రూ.20 కోట్ల 20 లక్షలతో దుందుభి నదిపై నూతన బ్రిడ్జి నిర్మాణంతో తాడూరు మండలం సిర్సవాడ గ్రామ ప్రజల కష్టాలు. ఇటు నాగర్‌కర్నూల్, అటు జడ్చర్ల, కల్వకుర్తి నియోజకవర్గాల మధ్య రాకపోకలకు అంతరాయం తొలగనుంది. నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ఎన్నికై సంవత్సరంన్నర కాలవ్యవధి లోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు. అందులో ఎన్నో ఏళ్లుగా వేచి చూస్తున్న తాడూర్ మండలం సిర్సవాడ ప్రజల కళ నెరవేర్చిన ఎమ్మెల్యే ప్రభుత్వం నూతనంగా బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రభుత్వం జీఓ జారీ చేసిందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంద మల్లయ్య ప్రకటనలో తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డికి సంబంధిత మంత్రి సీతక్కకు మండలం కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

అత్యాచారానికి పాల్పడ్డ నిందితుడిపై..

అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

నవతెలంగాణ -వనపర్తి రూరల్

జగిత్యాల జిల్లా రాయికల్‌లో దళిత మహిళ అయిన ఆశ వర్కర్ తన డ్యూటీ పూర్తి చేసుకుని ఇంటికి వెళ్తుండగా ఒక కామాంధుడు బెదిరించి అత్యాచారానికి పాల్పడిన సంఘటన వారం రోజులవుతున్న నిందితుడిని పోలీసులు ఇప్పటివరకు అరెస్టు చేయలేదని తక్షణమే నిందితుడిని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసీ నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పోలీసుల నిర్లక్ష్యం వలన, ప్రభుత్వం కఠినంగా వ్యవహరించకపోవడంతో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని, ఇలాంటివి తిరిగి పునరావృతం కాకుండా, ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించి, చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని, మహిళల రక్షణ కోసం తగిన చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందని సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్ యంత్రాంగం నిందితునికి అండగా ఉండి బాధితురాలికి అన్యాయం చేసే వైఖరి స్పష్టంగా కనబడుతుందని ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు అధికారుల మీద చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, ఫస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసి నిందితుడిని కఠినంగా శిక్షించాలని, ఈ ఘటనలో బాధితురాలికే సరైన వైద్యం అందించలేదని, బాధితురాలికి సరైన వైద్యం అందించాలని, ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని, అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగం, ఇతర ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందని ఆయన తెలిపారు.

నేటి నుంచి వాల్మీకి మహర్షి ధ్వజస్తంభ ప్రతిష్ఠోత్సవాలు

- 10న విగ్రహ ప్రతిష్టాపనలు

నవతెలంగాణ-తిమ్మాజిపేట



మండల పరిధిలోని అప్పాజీపల్లి గ్రామంలో సీతారామ చంద్రస్వామి సమేత వాల్మీకి మహర్షి ఆలయం ముందు ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవాలు నేటి నుంచి పది వరకు పూజా కార్యక్రమాలు ఉంటాయని వాల్మీకి ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. నేడు శనివారం మహా గణపతి పూజ, రక్షాబంధనం, అంకురార్పణం, యాగశాల ప్రవేశం, అఖండ దీపారాధన తీర్థప్రసాదాల వితరణ ఉంటుంది. సాయంత్రం అగ్ని ప్రతిష్టాపన ప్రదోష కాల పూజలు, అన్న ప్రసాదం ఉంటుంది. 9న ఉదయం గణపతి పూజ, గోపూజ, మంటప పూజలు, పప్పుజలు ప్రతిష్ట దేవత హోమం సాయంత్రం పుష్ప ఫల వస్త్ర, హోషా ద్వధి ఆదివాసములు ఉంటాయి. 10న ఉదయం శ్రీ సీతారామచంద్రస్వామి వాల్మీకి, లక్ష్మణ, ఆంజనేయ, గణపతి ధ్వజస్తంభ, యాత్ర, విగ్రహ ప్రతిష్టాపనలు ఉంటాయి. ప్రతీరోజు రాత్రి భజనలు, సాంస్కృతిక కార్య క్రమాలు ఉంటాయని తెలిపారు. జిల్లా నుంచి మండలం నుంచి భక్తులు అధిక సంఖ్యలో రావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

ఆలయాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారు..

అప్పాజీపల్లి గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు చిలుక వివేక్ రెడ్డి తన సొంత నిధులతో దాదాపు రూ.10లక్షల వ్యయంతో ఆలయాన్ని నిర్మించి వాల్మీకిలకు అందజేశారు. అడిగిన వెంబడి దేవాలయాన్ని లక్షల రూపాయలతో నిర్మించి వాల్మీకిలకు



అందించి చిలుక వివేక్ రెడ్డికి గ్రామానికి చెందిన వాల్మీకులు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



కోడేరు..



తిమ్మాజిపేట..

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

మండల పరిధిలోని తీగలపల్లి లోగల ఈశ్వరయ్య గ్లోబల్ స్కూలు నందు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి విద్యా బోధన చేసి అత్యంత ప్రతిభ కనబరిచారు. డీఈఓగా మనికుమార్, ఎంఈఓగా కె.ఆరాధ్య, ప్రధాన ఉపాధ్యాయులుగా జె.గణేష్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం కె.శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు లక్ష్మి, ఉపాధ్యాయులు రాజేశ్వరి, భారతి, సునీల్ కుమార్, ప్రవీణ్, శిరీష, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : మండలంలోని మారేపల్లి గ్రామంలో వున్నా ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులే ఉపాధ్యాయులుగా ముస్తాబై స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుతున్నారు. ఈ సందర్భంగా తోటి విద్యార్థులకు ఉపాధ్యాయులుగా మారి పాఠాలను చక్కగా బోధించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సత్యనారాయణ శెట్టి, అవంచ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు అమృత, మారేపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదయ్య, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ డెస్క్ : మల్లేశ్వరం గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మరియు ఎంఈవోలుగా డీఈవోలుగా ఉపాధ్యాయులుగా వివిధ బాధ్యతలు చేపట్టి వారి యొక్క అనుభవాన్ని పొందారు. అనంతరం మండల విద్యాధికారి ఇమ్మానియేల్ మాట్లాడుతూ విద్యార్థులు ఈరోజు గడిపినట్టే తమ జీవితాన్ని మలుచుకోవాలని అందుకోసం తమ విద్యార్థి దశలోనే చదువును బాగా అభ్యసించిచురుకుగా ఆటల్లో గాని పాటల్లో గాని తమ ప్రతిభను చాటుకోవాలని అప్పుడు వారు వారి జీవితాలలో ఉన్నత స్థానాలకు చేరుకుంటారని వారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయికృష్ణ, ఉపాధ్యాయుల అభిలాష్, కురుమూర్తి, ఆంజనేయులు, కేఎస్.రాజన్, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.



పెంట్లవెల్లి..

రేవల్లి తహసీల్దార్ కార్యాలయ నిర్మాణానికి రూ. 32 లక్షల నిధులు మంజూరు

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అభ్యర్థన మేరకు స్పందించిన మంత్రి
- ప్రొసిడింగ్ జారీ చేసిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవతెలంగాణ -వనపర్తి

వనపర్తి జిల్లా రేవల్లి మండల తహసీల్దార్ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ.32 లక్షలు మంజూరు చేసింది. వనపర్తి ఎమ్మెల్యే తూడి మెఘారెడ్డి అభ్యర్థన మేరకు స్పందించి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిధులు మంజూ రు చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ మేరకు వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి అందు కు సంబంధించిన ప్రొసీడింగ్‌ను శుక్రవారం జారీ చేశారు.

అడిగిన వెంటనే తహసీల్దార్ కార్యాలయం నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి సహకరించిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నిరు పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తాం

- ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి

నవతెలంగాణ- బిజినేపల్లి

ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని అల్లీపూర్‌లో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్లు మంజూరై ముగ్గురి లబ్దిదారుల ఇంటి నిర్మాణాలకు భూమిపూజ చేసి మాట్లాడారు. నిజమైన లబ్దిదారులను క్షేత్రస్థాయిలో గుర్తించి ప్రాధాన్యత క్రమంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని అన్నారు. ముఖ్యమంత్రి మన జిల్లా వాసే కావడంతో ఈప్రాంత ప్రజల అభివృద్ధి కోసం ఎక్కువ దృష్టి పెట్టినట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుందని రాబోయ్యే రోజుల్లో ఇచ్చిన హామీలన్ని అమలు చేస్తామన్నారు.

కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ రమణ రావు, మండల అధ్యక్షుడు మిద్దె రాములు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ వెంకటస్వామి, మాజీ సర్పంచులు అవంతి శంకర్, తిరుపతయ్య, అమృత్ రెడ్డి, నాయకులు వెంకటస్వామి, చంద్రయ్య, పులేందర్, స్వామి, భగవంత్ గౌడ్, గోవిందు, రామకృష్ణ, గోవా శేఖర్, కత్తె ఈశ్వర్, ముక్తార్, సైదులు, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
7
ఉమ్మడి మహబూబ్‌నగర్
శనివారం | మార్చి, 08.2025 | www.navatelangana.com

మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలి

• కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ డైరెక్టర్ శివానంద బచిగుండి..

నవతెలంగాణ వెల్దండ



గురుకుల పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు విద్యార్థులు అధ్యాపకులు కృషి చేయాలని కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ డైరెక్టర్ శివానంద బచిగుండి అన్నారు. శుక్రవారం వెల్దండ మండల పరిధిలోని గుండాల గ్రామ సమీపంలోని ఏకలవ్య గురుకుల పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏకలవ్య మోడల్ స్కూల్ లో పనితీరును పరిశీలించిన ఆయన మెరుగైన విద్య అందించాలని సూచించారు. నాణ్యమైన ఆహారం అందించాలని పేర్కొన్నారు. పాఠశాల క్రీడా ప్రాంగణం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థిలో మెరుగైన ఫలితాల సాధనకై తగు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ ఏకలవ్య గురుకులాల అకాడమిక్ ఓఎస్డి రామారావు, స్పోర్ట్స్ ఆఫీసర్ వీర్యా నాయక్, ప్రిన్సిపాల్ పర్దీప్ కుమార్, ఉపాధ్యాయులు భాస్కర్, సుమన్, రీనా విద్యార్థులు పాల్గొన్నారు.

సమాన హక్కులతో పాటు సాధికారత కావాలి

• పల్లెపాగ సబిత...దుప్పల్లి ప్రైవేట్ టీచర్

నవతెలంగాణ - మదనాపురం



మహిళలకు సమాన హక్కులతో పాటు ఆశయాలు కూడా సాధికారత కావాలి. సర్వ సాధనకు స్త్రీ ప్రత్యేక మూలం. చదువులతో పాటు నైపుణ్యతలు కలిగిన మహిళలకు రక్షణ కూడా ఎంతో అవసరం.సమాజం గర్వించేలా ఎలాంటి వ్యత్యాసం లేకుండా ప్రభుత్వాలతో పాటు వ్యవస్థ సైతం సమానత్వపు విధానాన్ని అమలు పరచాలి. అలాంటప్పుడు స్త్రీ జాతికి ప్రత్యేక గుర్తింపు సాధ్యమంటూ మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.

పుట్టినరోజు వేడుకలకు హాజరైన మాజీ జెడ్పిటిసి

నవతెలంగాణ - మదనాపురం

చిన్న చింతకుంట మండలంలోని అల్లిపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రఘువరన్ గౌడ్ కుమారుడు జస్విన్ రాణా మొదటి పుట్టినరోజు వేడుకలను శుక్రవారం నాడు కుటుంబ సభ్యులతో కలిసి నిర్వహించుకున్నారు.ఈ వేడుకలకు మదనాపురం మాజీ జెడ్పిటిసి మహానంది కృష్ణయ్య యాదవ్ మండల బిఆర్ఎస్ నాయకులతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా పుట్టినరోజు జరుపుకుంటున్న జస్విన్ రాణాను ఆశీర్వదించారు. కార్యక్రమంలో దుప్పల్లి,గోపన్ పేట గ్రామాల మాజీ సర్పంచులు చుక్క శివశంకర్,ఆంజనేయులు యాదవ్, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు రాజ్ కుమార్, మండల నాయకులు కొత్తపల్లి అనిమోని మాసన్న యాదవ్, శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ రిజర్వేషన్లు 20శాతానికి పెంచాలి

నవతెలంగాణ- బిజినేపల్లి

ఎస్సీ రిజర్వేషన్లు 20 శాతానికి పెంచాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కొమ్ము భరత్, కార్యదర్శి బండి లక్ష్మీపతి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈనెల 10 నుంచి 12 వరకు వేములవాడలో డీహెచ్పీఎస్ రాష్ట్ర స్థాయి సమావేశాలకు పెద్ద హాజరై విజయవం తం చేయాలని కోరారు. జనాభా ప్రాతిపదికన రాజ్యాంగంలో 15 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఎస్సీల జీవనస్థితి గతుల్లో మార్పు రాలేదని అవేదన వ్యక్తం చేశారు. 20 శాతానికి తగ్గకుండా రిజర్వేషన్లు కల్పిస్తే దళితులకు అంబేద్కర్ ఆశించిన ఫలాలు అందుతాయని అన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు చిన్నపాగ శ్రీను, మారేడు శివశంకర్, బండి శ్రీను, శివకృష్ణ, విజయ్, బొందయ్య చంద్రయ్య తదితరులు ఉన్నారు.

"ఘనంగా స్వయం పరిపాలనా దినోత్సవం"

నవతెలంగాణ పెబ్బేరు

శ్రీరంగాపూర్ మండలంలోని వెంకటాపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. కార్యక్రమంలో కలెక్టర్ గా ప్రణవి డి.ఈ.ఓ గ మనోహర్ ఎం.ఈ.ఓ గా ఇందు ప్రధానోపాధ్యాయులుగా ప్రశాంతి ప్రక్రియ పర్యవేక్షణ చేశారు. కార్యక్రమంలో నంది శివ శంకర్ ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరచుకొని గమ్యం చేరుకొని తమ కలలు నెరవేర్చుకోవాలని సూచించారు. శ్రీ మోహన్ గౌడు, నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ప్రథమ సంవత్సర ఇంటర్ ఇంగ్లీష్ పరీక్ష

నవతెలంగాణ వనపర్తి రూరల్

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఇంటర్ విద్యాధికారి ఎర్ర అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం నాడు జరిగినటువంటి పరీక్షకు 6 6 9 8 మందికి గాను ఆరు నాలుగు ఆరు ఏడు మంది విద్యార్థులు హాజరయ్యారని 231 మంది పరీక్షకు హాజరు కాలేదని 96.55శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని ఆయన తెలిపారు. శుక్రవారం జరుగుతున్నటువంటి పరీక్షకు సంబంధించి పోలీస్ స్టేషన్ కు వెళ్లి సిఎస్, డి వో లు తీసుకు పోయేటువంటి క్వశ్చన్ పేపర్లను ఆయన పరిశీలించారు. కరెక్ట్ సెట్టు తీసుకెళ్తున్నారా,అనే విషయాన్ని ఆయన పరిశీలించారు. కస్టోడియన్లు, సిఎస్, దీవులకు ప్రశ్నాపత్రాలు పంపిణీ చేసే విధానాన్ని రికార్డులను ఆయన పరిశీలించారు. జాగృతి కాలేజ్ సెంటర్ కి వెళ్లి విద్యార్థులను ఏ విధంగా చెక్ చేస్తున్నారో పరిశీలించారు

ఎల్ఆర్ఎస్ ఉంటేనే ప్లాటుకు రక్షణ:కలెక్టర్

నవతెలంగాణ -వనపర్తి

మార్చి 31 నాటికి కచ్చా లే అవుట్ లు, ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకునేందుకు ప్రభుత్వం కల్పించిన ఎల్ఆర్ఎస్ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. శుక్రవారం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్ ఎల్.ఆర్.ఎస్ పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వనపర్తి జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య తో కలిసి వీసీ లో పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ అనుమతి లేని లేఅవుట్లలో ప్లాట్లు కొన్న వారు తప్పనిసరిగా ఎల్ఆర్ఎస్ పేమెంట్ చేసి క్రమబద్ధీకరణ చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఇప్పుడు ఎల్ఆర్ఎస్ ద్వారా



ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకోవడానికి 25శాతం రాయితీ కల్పిస్తుందని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆగస్టు 26, 2020 తర్వాత జరిగినటువంటి సెల్ డీడ్స్, గిఫ్ట్ సెటిల్మెంట్స్, పార్టిషన్ డాక్యుమెంట్స్ లలో ప్లాట్ ఓనర్స్ ఉంటే ఇదే వారికి చివరి అవకాశం అని చెప్పారు. ఈ అవకాశం మార్చి 31 తారీకు వరకే ఉందని , ఆ తర్వాత మళ్లీ ఈ డిస్కౌంట్ ఉండదని చెప్పారు. ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకోకపోతే తర్వాత అమ్మడము, కొనడం వంటివి చేయడానికి వీలుండదని చెప్పారు. జిల్లాలో 48 వేల మంది ఎల్.ఆర్.ఎస్ కొరకు దరఖాస్తు చేసు కున్నారని, కానీ ఇప్పుడు క్రమబద్ధీకరణ చేసుకునేందుకు కేవలం 160 మంది మాత్రమే ముందుకు వచ్చి డబ్బులు చెల్లించడం జరిగిందన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులందరు పేమెంట్లు చేసి ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకునే విధంగా నోటీసులు పంపించాలని, కాల్స్ ద్వారా కూడా సమాచారాన్ని తెలియ జేయాలని మున్సిపల్ కమిషనర్లకు సూచించారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సబ్ రిజిస్టర్ చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు గూడు నిర్మించడమే కాంగ్రెస్ లక్ష్యం : ఎమ్మెల్యే కసిరెడ్డి

నవతెలంగాణ- వెల్దండ

తెలంగాణ రాష్ట్రంలోని గూడు లేని నిరుపేదలకు ఇండ్లు నిర్మించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం వెల్దండ మండల పరిధిలోని చెరుకూరు గ్రామంలో ఇందిరమ్మ గృహ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేసి ఇంటి నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్ల డుతూ.. ప్రభుత్వం ఇండ్లు లేని ప్రతి రూ 5 లక్షల ఆర్థిక సహాయం అందించి ఇళ్లు నిర్మించాలనే ధృఢ సంకల్పంతో ముందుకు సాగుతుందన్నారు. కల్వకుర్తి నియోజకవర్గానికి మొత్తం 4,500 ఇండ్లు మంజూరయ్యాయని నిరుపేదలకు ఇల్లు కట్టించి తీరుతామన్నారు. ఎన్నిక లలో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా చేసి తీరుతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రధానంగా కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధి రాష్ట్ర ముఖ్యమంత్రి సహకారంతో



కృషి చేస్తున్నామన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ మెంబర్ బాలాజీ సింగ్, కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్ , వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజశేఖర్,మాజీ సర్పంచ్ రేవతి , నాయకులు సురేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్ , రామ స్వామి, కృష్ణ ముదిరాజ్, ముదిగొండ రమేష్ , కృష్ణ, ఎంపీ డీవో సత్యపాల్‌రెడ్డి,డిప్యూటీ తాసిల్దార్ కిరణ్ కుమార్ ఉన్నారు.

మాదిగల ఆకాంక్షను నెరవేర్చిన సీఎం

వెల్దండ : దశాబ్దాల కాలంగా మాదిగలు చేస్తున్న ధర్మ యుద్ధానికి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించడం అభినందనీయమని అందుకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటామని కాంగ్రెస్ నాయకులు కాటిక రామస్వామి, పోలే రాజు అన్నారు. శుక్రవారం వెల్దండలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ. ఈనెల 6న జరిగిన తెలం గాణ రాష్ట్ర కేబినెట్లో ఏబీసీడీ వర్గీకరణ ముసాయిదా బిల్లుకు ఆమోదం తెలిపిన రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ మంత్రి వర్గానికి, రాష్ట్ర నేతలకు మందకృష్ణ మాదిగ లకు ప్రత్యేకంగా కృతజ్ఞాభినందనలు తెలిపారు.

ఏకలవ్య స్కూల్లో 16న ప్రవేశ పరీక్ష

వెల్దండ : వెల్దండ మండలం పరిధిలోని గుండాల గ్రామంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో మార్చి 16న 6వ తరగతి ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పర్దీప్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన నవతెలంగాణ తో మాట్లాడుతూ..పరీక్ష ఉదయం 10:30 నుండి 12:30 వరకు నిర్వహించ బడుతుందని విద్యార్థుల హాల్ టికెట్లు మార్చి 7వ తేదీ నుండి %tsemrs. telangana.gov.in% వెబ్సైట్లో అందు బాటులో ఉంటుందని ప్రిన్సిపాల్ పర్దీప్ కుమా ర్ పేర్కొన్నారు.

బడ్జెట్లో పెన్షన్ పెంపు కోసం నిధులు కేటాయించాలి

నవతెలంగాణ- వనపర్తి

బడ్జెట్లో పెన్షన్ పెంపు కోసం నిధులు కేటాయించాలని వనపర్తి జిల్లా వికలాంగుల మహిళా విభాగం కన్వీనర్ పి భాగ్యలక్ష్మి డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కోసం చట్ట సాధన కోసం శుక్రవారం సంతకాల సేకరణ చేపట్టారు. రాష్ట్రంలో ఉన్న గ్రామ పంచాయతీ,



మున్సిపాలిటీ మండల పరిషత్ జిల్లా పరిషత్తులలో ఇద్దరు వికలాంగులను నామినేట్ చేయడానికి వీలుగా ప్రత్యేక చట్టం చేయాలని ఆమె కోరారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సంతకాల సేకరణ చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కమిటీ సభ్యులు మంగమ్మ, నాగమ్మ పార్వతమ్మ పాల్గొన్నారు.

11న లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-ఉప్పునుంతల

11వ తేదీ నుండి 16వ తేదీ వరకు జరిగే ఉప్పునుంతల మండలం మామిళ్ళపల్లి లో శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు జాతరను అచ్చంపేట నియోజకవర్గం,నాగర్ కర్నూల్ నియోజకవర్గ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జాతర ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కోరారు.అచ్చంపేట పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ జాతరకు కరపత్రాలు వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మామిళ్ళపల్లి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ వేముల నరసింహరావు, పాలకమండల సభ్యులు, మండల అధ్యక్షులు అనంత రెడ్డి, అరుణ నరసింహారెడ్డి, జడ్పిటిసి అనంత ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.

భవన కార్మికులు వలస బాట

• భవన నిర్మాణ కార్మికులు

సోప్పరి బాలస్వామి

నవ తెలంగాణ- బిజినేపల్లి

నిర్మాణ పనులు ఎక్కడికి అక్కడ నిలిచిపోవడంతో పని లేక పూటకడవక భవన కార్మికులు వలస బాట పట్టారని భవన నిర్మాణ కార్మికుల సంఘం సోప్పరి బాలస్వామి ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని పాలెంలోని భవన నిర్మాణ కార్మిక గ్రామ సంఘ సభ్యులతో కలిసి శుక్రవారం ప్రభుత్వ



తీరుపై నిరసన వ్యక్తం చేశారు. గ్రామాలలో ఇసుక సరఫరా లేక పోవడంతో నిర్మాణ పనులను యజమానులు ఎక్కడికక్కడ నిలిపి వేసు కున్నారు. దీంతో పని లేక పూట గడవక హైదరాబాద్ కు వలస వెళుతున్నారని తెలిపారు. ఇంటి నిర్మాణం చేస్తున్న యజమానులు సైతం ఇసుక లేక లక్షలు పెట్టుబడి పెట్టి సామాగ్రి తెచ్చి వృధాగా పెట్టుకున్నట్లు వాపోతున్నారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు ఇసుక రవాణాపై ఆంక్షలు ఎత్తేసి ఇసుక సరఫరా చేబడితే కార్మికులకు యజమానులకు మేలు జరుగుతుందని కోరారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు పెద్ద కుర్మయ్య, గోవర్ధన్ గౌడ్, గోపాల్, చెన్నయ్య, నరసింహ తదితరులు ఉన్నారు.

ఇంజినీరింగ్ కోర్సుపై అనాసక్తి

ఆసక్తి చూపని విద్యార్థులు - తక్కువ ప్లేస్‌మెంట్ రేటే కారణం ● ఖాళీగా మిగిలిపోతున్న లక్షలాది సీట్లు : ఏఐసీటీఈ డేటా ● ప్రత్యామ్నాయ కోర్సుల వైపు స్టూడెంట్స్ చూపు

దేశంలోని సాంకేతిక రంగంలో ఇంజినీరింగ్ విద్య అనేది చాలా కీలకం. ప్రపంచంతో పోటీ పడే విధంగా దేశ భవిష్యత్తును ఈ కోర్సులు తీర్చి దిద్దుతాయనటంలో ఎలాంటి సందేహమూ లేదు. అంతేకాదు.. కోర్సు పూర్తయిన తర్వాత విద్యార్థులు ఎక్కువ జీతాలతో ఉద్యోగాలను పొందేందుకు దారిని కూడా చూపిస్తాయి. అందుకే.. గత కొన్నేండ్ల క్రితం వరకు ఇంజినీరింగ్ కోర్సులకు డిమాండ్ ఎక్కువ. ఈ కోర్సుల్లో చేరటానికే విద్యార్థులు ఆసక్తి చూపేవారు.



తగ్గిన ప్లేస్‌మెంట్లు

న్యూఢిల్లీ : ప్రస్తుతం దేశంలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. విద్యార్థుల ఆలోచన తీరు మారింది. ఒకప్పుడు ఇంజినీరింగ్ కోర్సుల్లో ఎన్‌రోల్‌మెంట్ ఎక్కువగా ఉండేది. ప్లేస్‌మెంట్ రేట్లు కూడా చక్కగానే ఉండేవి. అయితే, భారత్‌లోని ఇంజినీరింగ్ కాలేజీలలో మాత్రం ఎన్‌రోల్‌మెంట్, ప్లేస్‌మెంట్ రేట్లు తగ్గాయి. ఒకప్పుడు వెలుగువెలిగిన ఇంజినీరింగ్ కోర్సులు.. ఇప్పుడు వెలవెలబోతున్నాయని విద్యావేత్తలు, నిపుణులు, విశ్లేషకులు చెప్తున్నారు. భారత్‌లో టెక్నికల్ ఎడ్యుకేషన్ రెగ్యులేటర్ అయిన ఆలిండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసీటీఈ) సమాచారమూ ఇదే విషయాన్ని వివరిస్తుండటం గమనార్హం. దేశంలో ఇంజినీరింగ్ కోర్సులకు డిమాండ్ తగ్గిందనీ, గత కొన్నేండ్లుగా ఇదే పరిస్థితి ఉన్నదని ఏఐసీటీఈ డేటా వివరిస్తున్నది. ఒకప్పుడు అత్యంత ప్రతిష్టాత్మకమైన వృత్తి విద్యగా ఇంజినీరింగ్ కోర్సుకు మంచి గౌరవం, డిమాండ్ ఉండేది. అయితే, గత కొన్నేండ్లుగా మాత్రం ఈ కోర్సులో చేరేవారి సంఖ్య మాత్రం తగ్గిపోయింది. దేశవ్యాప్తంగా 2019-20 నుంచి 2023-24 మధ్య మూడువేలకు పైగా ప్రభుత్వ అనుబంధ, ప్రయివేటు ఇంజినీరింగ్ కాలేజీలలో 64 లక్షల సీట్లకు గానూ 45.50 లక్షల సీట్లు భర్తీ అయ్యాయి. దాదాపు రెండు లక్షల బీటెక్ సీట్లు అంటే 30 శాతం భర్తీ కాకుండా ఖాళీగానే ఉన్నాయి. ఇంజినీరింగ్ కోర్సుల వైపు విద్యార్థులు ఆసక్తి చూపకపోవటానికి గల ప్రధాన కారణం.. తక్కువ ప్లేస్‌మెంట్లేనని విద్యావేత్తలు, నిపుణులు చెప్తున్నారు. అలాగే, మంచి కెరీర్‌ను అందించే ఇతర కోర్సులూ అందుబాటులోకి రావటమూ ఈ పరిస్థితికి దారి తీసిందని అంటున్నారు. అంతేకాకుండా, అధిక ఫీజులు, కాలం చెల్లిన పాఠ్యాంశాలు, పలు ప్రయివేటు కాలేజీలలో సరైన మౌలిక సదుపాయాలు లేకపోవటం వంటి అంశాలను ఇతర కారణాలుగా నిపుణులు వివరిస్తున్నారు.

> ఇంజినీరింగ్ విద్యార్థులకు ప్లేస్‌మెంట్లు సవాల్‌గా మారాయి. దేశవ్యాప్తంగా 2019-20 నుంచి 2022-23 మధ్య దాదాపు 34.30 లక్షల మంది విద్యార్థులు అండర్ గ్రాడ్యుయేట్ ఇంజినీరింగ్ కోర్సుల్లో చేరారు. అయితే, 16.4 లక్షల మందికి, అంటే 47.7 శాతం మంది విద్యార్థులు మాత్రమే ప్లేస్‌మెంట్‌లో విజయం సాధించటం గమనించాల్సిన అంశం.

ఏఐసీటీఈ మెంబర్ సెక్రెటరీ రాజీవె కుమార్ మాట్లాడుతూ.. ప్రయివేటు ఇన్‌స్టిట్యూట్‌లలో సీట్లు తరచూ ఖాళీగా ఉంటాయని అన్నారు. ప్రత్యేకించి గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో ఉన్న సంస్థల్లో ఈ పరిస్థితి ఉంటుందని చెప్పారు. టైర్2, టైర్ 3 నగరాల్లో ఉపాధి అవకాశాలను కల్పించటం తాము పరిష్కరిస్తున్న సవాళ్లలో ప్రధానమైనదని వివరించారు. దీని ఫలితంగా విద్యార్థులు ఇంజినీరింగ్ అడ్మిషన్ల కోసం పెద్ద నగరాలకు వెళ్లటాన్ని నిరోధిస్తుందని చెప్పారు. ఫలితంగా.. ఈ నగరాల్లో ఉండే ఇంజినీరింగ్ కాలేజీలలోని సీట్లు భర్తీ అవుతాయని వివరించారు. సమస్యను పరిష్కరించటం కోసం.. బీటెక్‌తో పాటు బీబీఏ, బీసీఏ వంటి అదనపు ప్రోగ్రామ్‌లను ఆఫర్ చేస్తున్న గ్రామీణ ప్రాంతాల్లోని ఇన్‌స్టిట్యూషన్లను ప్రోత్సహించటానికి, కోర్ ఇంజినీరింగ్ విద్యార్థుల కోసం ఏఐసీటీఈ స్కాలర్‌షిప్‌లను ప్రవేశపెడుతన్నదని రాజీవె కుమార్ చెప్పారు





ఏసీబీ అధికారులంటూ వచ్చే కాల్స్ నమ్మకండి

ఏసీబీ డీజీ విజయకుబార్ విజ్ఞప్తి

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి- హైదరాబాద్

అవినీతి నిరోదక శాఖ అధికారులమంటూ కొందరూ మోసగాళ్లు ప్రభుత్వ ఉద్యోగులు, ప్రయివేటు వ్యక్తులకు ఫోన్లు చేసి డబ్బులు దండుకునే ప్రయత్నాలు చేస్తున్నారని తెలంగాణ ఏసీబీ డీజీ విజయకుబార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇలాంటి ఫేక్ కాల్స్‌ను నమ్మరాదని సూచించారు. నగరంలోని కొందరు ప్రభుత్వ అధికారులకు ఈ విధంగా వచ్చిన ఫోన్‌కాల్స్‌పై సైబరాబాద్‌లో ఫిర్యాదు నమోదైందని తెలిపారు. నిజానికి ఏ ఏసీబీ అధికారి మీపై కేసులు నమోదు చేశాం, తమకు డబ్బులిస్తే చర్యలు తీసుకోమని ఎవ్వరికి ఫోన్ చేయరని గుర్తు చేశారు. ఈ విధందా వచ్చే ఫొన్ కాళ్ల గురించి తమకు వెంటనే సమాచారం అందించాలని కోరారు.

ఏప్రిల్ 20న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

దరఖాస్తు గడువు 20 వరకు పొడిగింపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని మోడల్ స్కూళ్లలో 2025-26 విద్యాసంవత్సరంలో ఆరో తరగతి ప్రవేశాలతోపాటు ఏడు నుంచి పదో తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసే గడువును ఈనెల 10 నుంచి 20వ తేదీ వరకు ప్రభుత్వం పొడిగించింది. మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష వచ్చేనెల 13 నుంచి 20వ తేదీకి వాయిదా వేసింది. ఈ మేరకు మోడల్ స్కూళ్ల అదనపు సంచాలకులు ఎస్ శ్రీనివాసాచారి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలోని 194 మోడల్ స్కూళ్లలో ఆంగ్ల మాధ్యమంలో బోధన ఉంటుందని తెలిపారు. ఆరో తరగతిలో ప్రతి పాఠశాలలో వంద సీట్లు అందుబాటులో ఉంటాయని వివరించారు. ఏడు నుంచి పదో తరగతి వరకు ఖాళీ సీట్లను భర్తీ చేస్తామని తెలిపారు. ఇప్పటి వరు 32,900 మంది దరఖాస్తు చేశారని పేర్కొన్నారు. వచ్చేనెల 15 నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునేందుకు అవకాశముంటుందని వివరించారు. అదేనెల 20వ తేదీన ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆరో తరగతి, మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఏడు నుంచి పదో తరగతి వరకు దరఖాస్తు చేసిన విద్యార్థులకు రాతపరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. స్థానిక మండలాల్లోనే పరీక్షా కేంద్రాలుంటాయని వివరించారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ, వికలాంగులు, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు రూ.125, ఓసీలు రూ.200 దరఖాస్తు ఫీజు చెల్లించాలని కోరారు. ఇతర వివరాల కోసం http://telanganams.cgg.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

తెలుగు సైన్స్ ఫిక్షన్ రొమాన్స్ 'రివైండ్' లయన్స్‌గేట్ ప్లేలో ప్రసారం

నవతెలంగాణ : కాలం ఎవరి కోసం వేచి ఉండదు. లేదా అలా వేచి ఉండేలా చేస్తుందా? మార్చి 7న లయన్స్‌గేట్ ప్లేలో ప్రత్యేకంగా తెలుగు, హిందీ రెండింటిలోనూ ప్రసారం కానున్న, ఉత్కంఠ రేకెత్తించే తెలుగు సైన్స్ ఫిక్షన్ రొమాన్స్ 'రివైండ్'తో ప్రేమ, కోల్పోవడం, రెండవ అవకాశాలతో మరపురాని చక్కని భావోద్వేగాల ప్రయాణాన్ని ఆస్వాదించేందుకు సిద్ధంగా ఉండండి. క్రాస్‌వైర్ క్రియేషన్స్ నిర్మించిన కళ్యాణ్ చక్రవర్తి దర్శకత్వం వహించిన, సాయి రోనక్ మరియు అమృత చౌదరి నటించిన ఈ మనస్సును కదిలించే టైమ్ ట్రావెల్ అడ్వెంచర్ మనలో చాలా మంది ఆశ్చర్యపోయే ప్రశ్నను అన్వేషిస్తుంది: భవిష్యత్తును పరిష్కరించేందుకు మీరు నిజంగా గతాన్ని మార్చగలరా?. ఈ ఆధునిక ప్రేమకథ కార్తీక్ (సాయి రోనక్) అనే యువ సాఫ్ట్‌వేర్ డెవలపర్, శాంతి (అమృత చౌదరి)తో మొదటి చూపులోనే ప్రేమలో పడతాడు. చివరకు ఆమెను ఆకట్టుకుని, ఆమెతో ప్రేమలో పడేందుకు సిద్ధమైనప్పుడు, పరిస్థితులు ఒక్కసారిగా మలుపు తిరుగుతాయి. ఆమెను విధి బలి తీసుకుంటుంది. తమ కథను తిరిగి రాయాలని నిశ్చయించుకున్న కార్తీక్, ఒక కొత్త టెక్నాలజీని కనుగొంటాడు. అది వాస్తవాన్ని మార్చేందుకు అనుమతించే టైమ్ మెషిన్. తమ విధిని అతను మార్చగలడా అనే ఉత్కంఠతో, ఊహించని మలుపులు, గతంలో ఎక్కడా లేని ప్రేమకథతో, రివైండ్ మిమ్మల్ని మొదటి నుంచి చివరి వరకు మీరు ఎక్కడా మిస్ కాకుండా చూసేలా కట్టిపడేస్తుంది.

ప్రజా ప్రభుత్వం అంటే పలాయనం చిత్తగించడమేనా?

మాజీమంత్రి హరీశ్‌రావు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రజా ప్రభుత్వం అంటే పలాయనం చిత్తగించడమేనా? అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు ప్రశ్నించారు. బకాయిలు చెల్లించాలని కాంట్రాక్టర్లు సచివాలయానికి వస్తే ఎందుకు పోలీసులను అడ్డు పెట్టుకొని వెనుక గేటు నుంచి వెళ్లిపోయారు. ఎందుకు ముఖం చాటేశారు? అని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను ప్రశ్నించారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కమిషన్ల కక్కుర్తి సచివాలయం సాక్షిగా బయటపడిందని విమర్శించారు. తమ పెండింగ్ బిల్లులపై సర్పంచ్‌లు రోడ్డెక్కినా కాంగ్రెస్ ప్రభుత్వం కరుణించడం లేదు ..కానీ కమీషన్ల కు ఆశపడి మంత్రులు కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వైనం కాంట్రాక్టర్ల సచివాలయంలో చేసిన ఆందోళనతో నిరూపితమైందని తెలిపారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు రూ. 6 వేల కోట్ల రూపాయలు బాకీ పడిందనీ, చెప్పులు అరిగేలా తిరుగుతున్నా ఆ బకాయిలు చెల్లించేందుకు ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోందని పేర్కొన్నారు. కాంట్రాక్టర్ల తరహాలోనే ఉద్యోగులు కూడా తమ బకాయిలు తాము పొందేందుకు కమిషన్లు ఇవ్వాల్సిందేనా? బకాయిలు చెల్లించాలంటూ కొందరు సెల్ఫీలు తీసి వీడియోలు పెడితేనో, కోర్టులకు వెళ్తేనో ఉద్యోగుల బకాయిలు చెల్లిస్తున్నారే తప్ప నిబంధనల ప్రకారం రావాల్సిన వాటిని కూడా పెండింగ్‌లో పెడుతున్నారని తెలిపారు. సచివాలయంలోని ఆర్థిక మంత్రి ఛాంబర్ ముందు చేసిన ధర్నా ఆ లంచాల ఆరోపణలు నిజమే అని నిరూపించిందన్నారు. 20 శాతం కమిషన్ తీసుకుంటున్నారంటూ కాంట్రాక్టర్లే స్వయంగా సచివాలయానికి వచ్చి ధర్నా చేయడం గతంలో కనీ విని ఎరుగని ఘటన. ఇది తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టకు మాయని మచ్చ అని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే స్కాములు, కమిషన్ల ప్రభుత్వమని మరోసారి రుజువు అయిందని తెలిపారు. రాహుల్ గాంధీ తాను చెప్పే నీతి సూత్రాలపై ఏమాత్రం నమ్మకం ఉన్నా తక్షణమే సచివాలయంలో కాంట్రాక్టర్లు మంత్రులపై చేసిన అవినీతి ఆరోపణలపై స్పందించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్లు చేస్తున్న తీవ్రమైన అవినీతి ఆరోపణలపై కేంద్ర దర్యాప్తు సంస్థలు సుమోటోగా స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి వేదిక మీద కాంగ్రెస్ అవినీతిని సాక్ష్యాధారాలతో సహా నిరూపించి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. కేసీఆర్ హయాంలో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దిన మన ఊరు మన బడి కార్యక్రమం కింద చేపట్టిన పనులకు ఇప్పటి వరకు బిల్లులు చెల్లించకపోవడం అమానుషమనీ, తక్షణమే పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 15 నెలల కాంగ్రెస్ పాలనలో ఆర్థిక శాఖ నుంచి జరిగిన అన్ని చెల్లింపుల పై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



నేడు హైదరాబాద్‌లో ఫిషరీస్ స్టార్టప్ కాన్‌క్లేవ్

హాజరు కానున్న కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మత్స్య రంగంలో నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి శనివారం హైదరాబాద్‌లో ఫిషరీస్ స్టార్టప్ కాన్‌క్లేవ్ 2.0 మత్స్య విభాగం ఆధ్వర్యంలో జరగనుంది. ఈ కార్యక్రమానికి కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్, సహాయ మంత్రి ప్రొఫెసర్ ఎస్‌పీ. సింగ్ బఘేల్ హాజరు కానున్నారు. చేపలు, రొయ్యల పెంపక రంగంలో అంకుర సంస్థలకు, ఈ-కామర్స్ అవకాశాలపైనా ఈ సమావేశంలో చర్చించి తగు నిర్ణయాలు తీసుకోనున్నారు. చేపలు పట్టే వృత్తికి సంబంధించిన సేవలు, వనరుల వినియోగంపై రూపొందించిన నేషనల్ ఫిషరీస్ డిజిటల్ ప్లాట్‌ఫాం (ఎన్ఎఫ్‌డీపీ) మొబైల్ యాప్‌ను ఈ కాన్‌క్లేవ్‌లో ఆవిష్కరించనున్నారు. ఫిషరీస్ స్టార్టప్ గ్రాండ్ ఛాలెంజ్ 2.0'ను కూడా ఈ సందర్భంగా ప్రకటించనున్నారు. మత్స్య రంగంలో సాంకేతిక మార్పులను, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలన్న ప్రభుత్వ నిబద్ధతను ఈ కార్యక్రమం బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు. ఈ రంగంలో ఆసక్తి ఉన్న నూతన వాణిజ్య సంస్థలను గుర్తించడంతోపాటు వాటికి అవసరమైన మద్దతును అందించడానికి సమావేశం తోడ్పడనుంది.

గిన్నిస్ వరల్డ్ రికార్డ్ నెలకొల్పిన సెన్సోడైన్

నవతెలంగాణ : Haleon (హాలియన్) (గతంలో గ్లాక్సోస్మిత్‌క్లైన్ కన్స్యూమర్ హెల్త్‌కేర్)కు చెందిన ప్రముఖ నోటి సంరక్షణ బ్రాండ్ Sensodyne (సెన్సోడైన్), 'ఆన్‌లైన్‌లో 24 గంటల్లో అత్యంత ఎక్కువ దంత పరీక్ష పరీక్షలను' విజయవంతంగా పూర్తి చేయడం ద్వారా గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌ను నెలకొల్పింది. మహా కుంభ్ 2025లో రికార్డు నెలకొల్పగా, ఈ ప్రయత్నంలో 27,000 మందికి పైగా వ్యక్తులు దంత పరీక్షలు చేయించుకున్నారు. ఇది చురుకైన నోటి సంరక్షణ ప్రాముఖ్యత గురించి భారతీయులకు అవగాహన కల్పించడంలో ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుంది. తన నిబద్ధతను మరింత ముందుకు తోడ్కొని వెళ్లేందుకు Sensodyne (సెన్సోడైన్) కొత్తగా విడుదల చేసిన ?20 ధరకు లభించే చిన్న టూత్‌పేస్ట్ ప్యాక్‌ను కూడా వితరణ చేసింది. ఇది సెన్సిటివిటీ రక్షణను మరింత సరసమైనదిగా, మరింత అందుబాటులోకి తీసుకువచ్చేలా తయారు చేశారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ లెక్క తేలిపోద్ది...

ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలను చూసి ఎగిరెగిరి పడుతున్న బీజేపీ లెక్క రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తేలిపోద్దని కాంగ్రెస్ ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి చెప్పారు. ఈ ఫలితాలతోనే రాష్ట్రంలో అధికారంలోకి వస్తామంటూ కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. ఇంకా పదేండ్లుగా తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని తెలిపారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులను రాకుండా కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు అడ్డుపడుతున్నారని తెలిపారు. రాష్ట్రానికి నిధులు రాకుండా వారు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడే జీవన్‌రెడ్డి ఎమ్మెల్సీగా గెలిచారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ ఎనిమిది స్థానాలను దక్కించుకుందని గుర్తు చేశారు. అంత మాత్రనా బీజేపీ అధికారంలోకి వచ్చిందా?తెలంగాణలో 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ 103 సీట్లలో డిపాజిట్ కోల్పోయిందని తెలిపారు. 2023లో 68 స్థానాల్లో పార్టీకి డిపాజిట్ రాలేదన్నారు. బీఆర్ఎస్ నేతల కేసులను కాపాడుతూ ఆ పార్టీ లబ్ధి పొందుతుందని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ లోపాయికారి ఒప్పందం వల్లే ఆ రెండు ఎమ్మెల్సీ స్థానాలను కమలం పార్టీ గెలుచుకుందని విమర్శించారు. బీజేపీ ఎంపీలు ఏనాడూ తెలంగాణకు రావాల్సిన నిధుల గురించి మాట్లాడలేదన్నారు. పబ్లిసిటీ కోసం లిక్కర్ డాన్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు చేస్తున్నారని తెలిపారు.

బిజినెస్



ఎల్ఐసీ అత్యంత బలమైన బ్రాండ్

- బీమా రంగంలో ప్రపంచంలోనే 3వ స్థానం
- విలువలో ఎస్‌బీఐ లైఫ్‌కు 76వ ర్యాంక్ : బ్రాండ్ ఫైనాన్స్ రిపోర్ట్

ముంబయి : ప్రభుత్వ రంగంలోని లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ) ప్రపంచంలోనే బీమా రంగంలో మూడో అత్యంత బలమైన కంపెనీగా గుర్తింపును పొందింది. బ్రాండ్ స్ట్రెంత్ ఇండెక్స్ (బీఎస్ఐ)లో 100కు గాను 88 స్కోర్ పొందినట్టు బ్రాండ్ ఫైనాన్స్ ఇన్సూరెన్స్ 100 రిపోర్ట్-2025లో వెల్లడించింది. పోలాండ్‌కు చెందిన పీజెడ్‌యూ సెక్యూర్డ్ 94.4 బీఎస్ఐ స్కోర్‌తో అగ్రస్థానంలో నిలిచింది. తర్వాత చైనా లైఫ్ ఇన్సూరెన్స్ 93.5 బీఎస్ఐ స్కోర్‌తో రెండో స్థానంలో ఉంది. మూడో స్థానంలో భారత బీమా దిగ్గజం ఎల్ఐసీ నిలవడం విశేషం. బ్రాండ్ ఫైనాన్స్ రిపోర్ట్ ప్రకారం..

బ్రాండ్ విలువ ప్రకారం మాత్రం ఎల్ఐసీ 12వ స్థానంలో అత్యంత విలువైన బీమా బ్రాండ్‌గా నిలిచింది. ఇందులో ఎస్‌బీఐ లైఫ్ 76వ ర్యాంక్‌ను పొందింది. గ్లోబల్ టాప్ 100లో ఈ రెండు భారత కంపెనీలు మాత్రమే చోటు దక్కించుకున్నాయి. అధిక రాబడి, మెరుగైన ఫలితాలు, పెరుగుతున్న వడ్డీ రేట్లు, లాభదాయకత పరంగా 2025లో టాప్ 100 బీమా కంపెనీల బ్రాండ్ విలువలో 9 శాతం పెరిగింది. అన్ని రకాల బీమా ఉత్పత్తులకు డిమాండ్ పెరగడంతో అగ్రశ్రేణి బీమా బ్రాండ్‌ల మార్కెట్ క్యాపిటలైజేషన్ పెరిగింది. ఆర్థిక పునరుద్ధరణ, సానుకూల మార్కెట్ సెంటిమెంట్ ఈ రంగంలో పెట్టుబడిదారుల విశ్వాసాన్ని బలపరిచాయి. వ్యూహాత్మక విలీనాలు, కొనుగోళ్లు, సాంకేతిక పురోగమనాలు పరిశ్రమ వృద్ధిని వేగవంతం చేశాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో ఎల్ఐసీ నికర లాభాలు 17 శాతం పెరిగి రూ.11,056 కోట్లకు చేరాయి. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.9,444.42 కోట్ల లాభాలు నమోదు చేసింది. గడిచిన క్యూ3లో ముఖ్యంగా ఉద్యోగుల వ్యయాలు తగ్గడంతో ప్రధానంగా నిర్వహణ వ్యయాలు తగ్గి సంస్థ మెరుగైన లాభాలకు దోహదం చేశాయి.

30వేల మందికి విదేశాల్లో ఆస్తులు

- విలువ రూ.29వేల కోట్లు



న్యూఢిల్లీ : దేశంలోని 30,000 పైగా పన్ను చెల్లింపుదారులు తమకు విదేశాల్లో ఆస్తులు ఉన్నట్లు వెల్లడించారని సెంట్రల్ బోర్డు ఆఫ్ డైరెక్ట్ టాక్స్ (సీబీడీటీ) వెల్లడించింది. వారు మొత్తంగా రూ.29,000 కోట్ల ఆస్తులు కలిగి ఉన్నారని పేర్కొంది. పన్ను చెల్లింపుదారులను క్లీన్‌గా మార్చడానికి సీబీడీటీ ప్రచారాన్ని ప్రారంభించిన తర్వాత 30,000 మంది పన్ను చెల్లింపుదారులు రూ.29వేల కోట్లకు పైగా విదేశీ ఆస్తులను ప్రకటించారు. అదే విధంగా కొత్తగా 6,734 మంది నివాసితులు తాము ప్రవాసేతరులుగా ప్రకటించుకున్నారు. దీంతో అదనంగా రూ.1,090 కోట్ల విదేశీ ఆదాయం లెక్కల్లోకి వచ్చిందని వెల్లడించింది. పన్ను చెల్లింపుదారులు విదేశాల్లో సగటున రూ.1 కోటి విలువ చేసే ఆస్తిని కలిగి ఉన్నారు. 2018 నుండి విదేశీ బ్యాంకు ఖాతాల వివరాలు, వాటిలోని బ్యాలెన్స్, డివిడెండ్‌లు, స్వీకరించిన వడ్డీ, స్థూల చెల్లింపులతో కూడిన సమాచారాన్ని సీబీడీటీ సమీకరిస్తోంది. విదేశాల్లో భారీగా ఆస్తులు కలిగిన 19,500 మందికి ఐటీ శాఖ ఇమెయిల్ ద్వారా నోటీసులను పంపించింది. వారి ఆస్తులను వివరాలను వెల్లడించాలని కోరిన విషయాన్ని తెలిపింది.

క్యాస్ట్రోల్‌కు షారుఖ్ ఖాన్ కొత్త ప్రచారం

న్యూఢిల్లీ : ప్రముఖ లూబ్రికెంట్ కాస్ట్రోల్ ఇండియాకు బాలీవుడ్ నటుడు షారుఖ్ ఖాన్ ప్రచారం చేయనున్నారు. ఇంజిన్ వేడెక్కకుండా అత్యుత్తమ మూడు రెట్ల రక్షణను అందించడానికి రూపొందించిన నూతన క్యాంపెయిన్‌లో ఆయన పాల్గొంటారని ఆ కంపెనీ తెలిపింది.

10 రోజులు ఆఫీసుకు రావాల్సిందే

- ఉద్యోగులకు ఇన్ఫీ ఆదేశాలు

బెంగళూరు : నెలలో 10 రోజులు తప్పకుండా ఆఫీసుకు రావాల్సిందేనని దేశంలోనే రెండో అతిపెద్ద టెక్ కంపెనీ ఇన్ఫోసిస్ తన ఉద్యోగులకు ఆదేశాలు జారీ చేసింది. కరోనా తర్వాత ఐటి సంస్థలు ఇంటి వద్ద నుంచి పని సౌలభ్యాన్ని కల్పించాయి. ఇప్పటికీ అనేక సంస్థలు హైబ్రిడ్ పద్ధతిని అవలంభిస్తున్నాయి. వారానికి కనీసం రెండు, మూడు రోజులైనా కార్యాలయాలకు వచ్చి పని చేయాల్సిందేనని స్పష్టం చేస్తున్నాయి. దిగ్గజ సంస్థలు టీసీఎస్, విప్రో సంస్థలు దాదాపు ఆఫీసుకు రావడాన్ని తప్పనిసరి చేశాయి. ఇన్ఫోసిస్ కూడా గతంలో తమ ఉద్యోగులకు ఇలాంటి సూచనే చేసినప్పటికీ పూర్తిగా ఫలించలేదు. దీంతో ఓ దశలో ఉద్యోగులు వారంలో కనీసం మూడు రోజులు ఆఫీసుకు రావాలని ఆదేశించింది. తాజాగా మార్చి 10 నుంచి నెలకు 10 రోజుల తప్పనసరి చేసిందని తెలుస్తోంది.

వంద రైల్వే స్టేషన్లలో స్విగ్గీ డెలివరీ సేవలు

న్యూఢిల్లీ : ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ స్విగ్గీ తాజాగా ఐఆర్‌సీటీసీతో కలిసి మరిన్ని స్టేషన్లకు తన సేవలను విస్తరించింది. 20 రాష్ట్రాల పరిధిలోని 100 స్టేషన్లలో ఫుడ్ డెలివరీ సేవలను అందించనున్నట్లు ఆ సంస్థ పేర్కొంది. రానున్న రోజుల్లో మరిన్ని చోట్ల ఈ సదుపాయాన్ని అందుబాటులోకి తెస్తామని స్విగ్గీ ఫుడ్ మార్కెట్ ప్లేస్ వైస్ ప్రెసిడెంట్ దీపక్ మాలూ తెలిపారు. రైల్వే ప్రయాణికులకు ఆహార పదార్థాలను అందించేందుకు ఐఆర్‌సీటీసీ 2024 మార్చిలో తొలిసారి స్విగ్గీ ఒప్పందం కుదుర్చుకుంది. మరో ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ జొమాటో కూడా రైల్వే స్టేషన్లలో ఇదే తరహా సేవలను అందిస్తోంది.

లెక్సస్ కొత్త ఎల్ఎక్స్ 500డి

బుకింగ్స్ షురూ..

న్యూఢిల్లీ : ప్రముఖ లగ్జరీ కార్ల తయారీ కంపెనీ లెక్సస్ ఇండియా తన కొత్త ఎల్ఎక్స్ 500డిల కోసం బుకింగ్స్‌ను తెరిచినట్లు ప్రకటించింది. 3.3 లీటర్ వి6 ట్విన్ టర్బో డీజిల్ ఇంజిన్ కలిగిన ఈ కారు అర్బన్ వేరియంట్ ఎక్స్‌షోరూం ధరను రూ.3 కోట్లుగా నిర్ణయించింది. మరో వేరియంట్ ఓవర్‌ట్రైల్ ధరను రూ.3.12 కోట్లుగా ప్రకటించింది. దీనికి గరిష్ఠంగా ఎనిమిదేండ్ల లేదా 1.60 లక్షల కిలోమీటర్ల వరకు వారంటీ అందిస్తున్నట్లు పేర్కొంది.



టొయోటా నుంచి హైలక్స్ బ్లాక్ ఎడిషన్

బెంగళూరు : టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టీకేఎం) కొత్తగా హైలక్స్ బ్లాక్ ఎడిషన్‌ను శుక్రవారం భారత మార్కెట్లోకి విడుదల చేసింది. దీని ఎక్స్‌షోరూం ధరను రూ.37.90 లక్షలుగా నిర్ణయించింది. ప్రపంచ స్థాయి ఇంజనీరింగ్, అధునాతన భద్రత, ప్రీమియం సౌకర్యాలతో దీన్ని డిజైన్ చేసినట్లు ఆ కంపెనీ తెలిపింది. 2.8 లీటర్ ఫోర్ సిలిండర్ టర్బో డీజిల్ ఇంజిన్‌ను ఇందులో ఉపయోగించింది. ఆధునాతన భద్రత కోసం ఇందులో ఏడు ఎస్ఆర్ఎస్ ఎయిర్‌బ్యాగ్‌లను అమర్చింది.

తెలంగాణలో సౌర విద్యుత్ ప్లాంట్‌ను నిర్వహిస్తోన్న అప్రావ మహిళా బృందం



నవతెలంగాణ : వైవిధ్యత , సమానత్వం మరియు చేరిక (DEI)ను అభివృద్ధి చేయడంలో గణనీయమైన పురోగతిలో, తెలంగాణలోని 100 MW వెల్టూర్ సౌర విద్యుత్ ప్లాంట్‌లో ఉదయం పూట కార్యకలాపాలను నిర్వహించడానికి పూర్తిగా మహిళా బృందాన్ని కలిగి ఉండటం అప్రావ ఎనర్జీకి గర్వకారణం. ఈ కార్యక్రమం భారతదేశంలో ఈ తరహా కార్యక్రమాలలో మొదటిది. మా కార్యాచరణ పునరుత్పాదక ఆస్తులలో మహిళా ఇంజనీర్లను చేర్చడాన్ని చురుకుగా ప్రోత్సహించే లక్ష్యంతో లింగ వైవిధ్యంపై అప్రావ యొక్క విస్తృత దృష్టిలో భాగం. పూర్తి మహిళా బృందం నైపుణ్యాలు, సృజనాత్మకత మరియు భాగస్వామ్య సమస్య పరిష్కార విధానాల ప్రత్యేక మిశ్రమాన్ని తీసుకువస్తుంది, కార్యాచరణ నైపుణ్యాన్ని నడిపిస్తుంది మరియు ఇంధన రంగంలో ఒక స్ఫూర్తిదాయక ఉదాహరణను ఏర్పాటు చేస్తుంది.